ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
రజతోత్సవము మరియు
మహాసభ
1964 మే 10-11 తేదీలలో వైశ్య
విద్యార్థి వసతి గృహభవనము, కాచిగూడ
స్టేషన్ రోడ్, హైద్రాబాదులో జరుగును.
కె. సి. గుప్త
A. A. ఆంధ్రప్రదేశ్ సంఘ గౌరవప్రధాన కార్యదర్శి.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 34

ఎల్లప్పుడు
కోకోబ్రాండీనాతి!
ఫ్రూటాలు
త్రాగండి!
ఇండియా క్లాసింగ్ ఇండస్ట్రీస్
విజయవాడ-3.
ఆంధ్రప్రదేశ్ మ పిజంబు
ఆక్మి ట్రేడ్ పిజ సిన్స్
విజయవాడ-1

మంగళవారం 5-5-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

ఆంధ్రప్రదేశ్ కొత్తగవర్నరుగా శ్రీ తానుపిళ్లై పదవీస్వీకారం

మద్రాసుకు శ్రీ జయచామరాజ్: మైసూరుకు శ్రీ నగేశ్; పంజాబుకు హఫీజ్

నాలుగు రాజధానులలో ప్రత్యేకోత్సవాలు

హైదరాబాదులో శ్రీ తానుపిళ్లై, మద్రాసులో శ్రీ జయచామరాజ వడియార్, మైసూరులో శ్రీ నగేశ్, చండీఘర్‌లో శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేటి ఉదయం ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరుపంజాబు రాష్ట్రాల గవర్నర్లుగా పదవీస్వీకారం చేశారు.

శ్రీ పట్టం ఆదిత్యపిళ్లై తానుపిళ్లై నేటి ఉదయం 9-30 గంటలకు రాజభవన్‌లో ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి గవర్నరుచే ప్రమాణం చేయించారు. ప్రమాణస్వీకారోత్సవసందర్భంలో 17 ఫిరంగులు ప్రేల్చబడినవి. సదస్యులందరు నిలబడివుండగా గీతాలాపన చేయబడినది.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టంఆదిత్యపిళ్లై తానుపిళ్లై, వారి సతీమణి శ్రీమతి పొన్నమ్మతో ప్రమాణస్వీకారోత్సవ మందిరంలోకి రావడంతోనే ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గవర్నరుకు మంత్రులను, శాసన సభాధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శాసనపరిషత్తు అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, మాజీ గవర్నరు శ్రీబూర్గుల రామకృష్ణరావు, న్యాయమూర్తులు, ప్రభుత్వ కార్యదర్శులనుపరిచయం చేశారు. గవర్నరు మంత్రులతో కలసి ఫొటోగ్రాఫ్ తీయించుకున్నారు. అనంతరం అల్పాహారందిందులో పాల్గొన్నారు.

మద్రాసులో

మద్రాస్, మే 4: మహారాజా శ్రీ జయచామరాజవడయార్ బహదూర్ ఇవాళ ఉదయం 10.15 లకు రాజాజీహాల్లో మద్రాస్ గవర్నరుగా పదవీస్వీకారము చేశారు.

శ్రీ జయచామరాజ్

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్ర అయ్యర్ వారిచేత ప్రమాణస్వీకారము చేయించారు.

భారత వైమానికదళ బృందము, పోలీసు మోటారుసైకిల్స్ రైడర్సు కారుముందు దారిలేయగా మహారాజా సరిగా 9-50 లకు గిండీ రాజభవన్‌నుండి బయలుదేరి 10-10 లకు రాజాజీహాలుకు చేరారు. రవుండుతాణా నుండి రాజాజీ హాలువరకు మార్గము ఇరువైపుల పోలీసులు బారులుతీరి నిలబడ్డారు.

రాజాజీ హాలుదగ్గర గవర్నరుకు ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. చెట్టూరు స్వాగతము చెప్పారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని తాంబరములోని వైమానికదళం స్టేషన్ కమాండర్‌ను గవర్నరుకు పరిచయం చేశారు.

ఆ తరువాత మహారాజా శ్రీ జయచామరాజ వడయార్ సైనికాభివందన బృందము అధికారిలో కలసి భారత వైమానికదళము నకు చెందిన 50 మంది ఇచ్చిన సైనికాభివందనము స్వీకరించారు.

ఆపిమ్మట మహారాజా ముందు ఇద్దరు అంగరక్షకులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, వెనుక గవర్నరు ప్రయివేటు కార్యదర్శి, రాజభవన్ కంట్రోలరు రాగా మెట్లు ఎక్కారు. రాజాజీ హాలు సింహాలు సింహద్వారము వద్ద ముఖ్యమంత్రి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్ర అయ్యర్‌ను గవర్నరుకు పరిచయం చేశారు.

అక్కడనుండి లండరు ఊరేగింపుగా వేదిక వద్దకు వచ్చారు. ఎడమవైపు ఒక అంగరక్షకుడు ప్రధాన న్యాయమూర్తి కుడివైపు ఒక అంగరక్షకుడు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఆ వెనుక ముఖ్యమంత్రి దారితీయగా మహారాజా శ్రీ జయచామరాజ వడియార్ వేదిక చేరుకున్నారు. గవర్నరు ప్రయివేటు కార్యదర్శి, రాజభవన్ కంట్రోలరు గవర్నరును అనుసరించారు.

వేదికపై సింహాసనంపై గవర్నరుకు ఒకవైపున ప్రధాన న్యాయమూర్తి మరొకవైపున ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం ఆశీనులయ్యారు. కేరళ ప్రభుత్వ పబ్లిక్‌వర్క్సు, టూరిజం మంత్రి శ్రీ పి. పి. ఉమ్మర్‌కోయా ఆరోగ్య శాఖమంత్రి శ్రీమతి జోతి వెంకటాచలం, హోంమంత్రి శ్రీ కక్కన్, పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీరామయ్య, మునిసిపల్ పరిపాలన మంత్రి శ్రీ మజీద్, ఆహారశాఖ మంత్రి శ్రీ నల్ల సేనాపతి సర్కారై మద్రాడియర్, సమాచారశాఖ మంత్రి శ్రీ జి. భూపీరపాన్ ఆశీనులైనారు. గవర్నరుకు ఎడమవైపు చివరగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూర్చున్నారు. గవర్నరుకు వెనుకవరుసలో గవర్నరు ప్రయివేటు కార్యదర్శి, రాజభవన్ కంట్రోలరు, అంగరక్షకులు ఆశీనులయ్యారు.

మహారాజా శ్రీ జయచామరాజవడయార్‌ను మద్రాస్ గవర్నరుగా నియమిస్తూ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన ఫర్మానాను గవర్నరు ప్రయివేట్ కార్యదర్శి నుండి తీసుకొని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. చెట్టూరు. గవర్నరు అనుమతితో దానిని చదివి వినిపించారు.

ఆ తరువాత మహారాజా శ్రీ జయచామరాజ వడయార్, ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్రఅయ్యర్ పదవీ స్వీకార ప్రమాణ పత్రాలు పుంచిన పటన బల్లదగ్గరకువచ్చారు. ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ వచనమును చదవగా దానిని పునశ్చరణచేస్తూ మహారాజా శ్రీ జయచామరాజ వడయార్ గవర్నరు పదవిని స్వీకరించారు.

అదే సమయానికి రాజాజీహాలుమీద జాతీయ పతాకము, గిండీ రాజభవన్‌లో గవర్నరు స్వంత పతాకము ఎగిరాయి.

పోలీసుబ్యాండు జాతీయగీతము ఆలాపించిన తరువాత గవర్నరు యుభాస్థానములో ఆశీనులయ్యారు.

ఆ తరువాత గవర్నరు ప్రమాణ వచనమునకు, పదవిని స్వీకరించినట్లు రాష్ట్రపతికి పంపవలసిన టెలిగ్రాము, లేఖలపైన, స్వంత సిబ్బంది నియామక పుత్రద్యులపైన సంతకాలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి వానిని ధృవపరచారు.

ఆ పిమ్మట గవర్నరు వేదికపైన ముందుకు రాగా సభాపతి పరిషత్ అధ్యక్షులు, మంత్రులు, అర్కాట్ నవాబ్‌లను ముఖ్యమంత్రి వారికి పరిచయంచేశారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ రామచంద్ర అయ్యర్ మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తులను ఎరుకపరచారు.

ఆ తరువాత ముఖ్యమంత్రి ఉపసభాపతి, పరిషత్ ఉపాధ్యక్షులు, మద్రాస్ నగర మేయరు, మాజీ ముఖ్యమంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభా సభ్యులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. చెట్టూరు, శాఖాధిపతులు ప్రభుత్వ కార్యదర్శులు, ఇంకా ఇతర ప్రముఖులను గవర్నరుకు పరిచయం చేశారు.

పరిచయ కార్యక్రమం పూర్తి అయిన తరువాత మరల వచ్చిన విధంగానే ఊరేగింపుగా ఏర్పాడి గవర్నరు చిపాక్ గేటు, మేరీనా మీదుగా రాజభవన్‌కు వెళ్లారు.

దేవాలయాల సందర్శనం

మహారాజా శ్రీ జయచామరాజ వడయార్ ఇవాళ ఉదయం మద్రాస్ గవర్నరుగా పదవీ స్వీకారం చేసిన తరువాత మైలాపూర్‌లోని కపాలీశ్వరాలయమును, ట్రిప్లికేన్‌లోని పార్థసారథి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక అర్చనలు జరిపించారు. దేవాలయాధికారులు గవర్నరుకు ఆలయ మర్యాదలతో స్వాగతము చెప్పారు.

సెంట్రల్ స్టేషన్‌లో స్వాగతము

మద్రాస్ గవర్నరుగా వియుక్తులైన మహారాజా శ్రీ జయచామరాజ వడయార్ ఇవాళ ఉదయం బెంగుళూరు మెయిల్లో ఇక్కడికి వచ్చినప్పుడు సెంట్రల్ స్టేషన్‌లో మన స్వాగతము ఇవ్వబడింది. మహారాజా ప్రత్యేక సెలూన్‌నుండి దిగగానే ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం స్వాగతము చెప్పి వారిని పుష్పమాలాలంకృతులు చేశారు. ఆ తరువాత ప్రధాన న్యాయమూర్తిని ప్రధాన కార్యదర్శిని ఇంకా స్వాగతము చెప్పడానికి వచ్చిన అధికార, అనధికార ప్రముఖులను ముఖ్యమంత్రి గవర్నరుకు పరిచయము చేశారు.

పంజాబు గవర్నర్‌గా హఫీజ్ ఇబ్రహీం

ప్రమాణస్వీకారం

చండీఘర్, మే 4: పంజాబ్ గవర్నర్‌గా హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

రాజభవన్ ఆవరణంలో ఇందుకోసం ప్రత్యేకంగా ఒక 'షామియానా' వేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇబ్రహీంను గవర్నరుగా నియమిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వును చదివారు. పంజాబ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ డి. ఫతేషా కొత్త గవర్నరుచేత ప్రమాణం స్వీకరింపజేశారు.

ఈ ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ కె. రాన్, ఇతర మంత్రులు, శాసన సభ సభాపతి, పరిషత్తు అధ్యక్షులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వోద్యోగులు, సైనికోద్యోగులు హాజరైనారు.

గవర్నర్ పదవిని స్వీకరించిన ఆనతరం కొత్త గవర్నరు రాష్ట్ర పోయిన పోలీసుబలాలాలుకు బృందం సమర్పించిన గౌరవాభివందనాన్ని స్వీకరించారు.

ఇవ్వాళ్ల ఉదయం శ్రీ ఇబ్రహీంరైలులో చండీఘర్‌లో దిగినప్పుడు, రైలు స్టేషన్‌వద్ద ఆయనకు శాస్త్రీయమైన స్వాగతం ఇవ్వబడినది.

మైసూరు కొత్త గవర్నరు

జనరల్ శ్రీ నగేశ్ ప్రమాణ స్వీకారం

బెంగుళూరు. మే 4: జనరల్ సత్యవంత్ మల్లన్న శ్రీ నగేశ్ నేడు మైసూరుగవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేశారు మైసూరు ప్రధాన న్యాయమూర్తి శ్రీ హోచెగౌడ ఆయనచేత రెసిడెన్సీలో ఈ ప్రమాణస్వీకారం చేయించారు.

ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, ఇతర మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు,

శ్రీ శ్రీ నగేశ్

బెంగుళూరు మేయరు, పెద్ద ఉద్యోగులు, ఐ ఏ ఎస్ శిక్షణ కమాండు, బెంగుళూర్ సబ్ సిద్యా కమాండు అధికారులు, మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ మొహమ్మద్ ఆలీ ప్రభృతులు ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైనారు.

ఇంతకు పూర్వం జనరల్ శ్రీ నగేశ్ అస్సాంలోను, ఆంధ్రప్రదేశ్‌లోను గవర్నర్ పదవిని నిర్వహించి వున్నారు.

భారత్-నేపాల్ సరిహద్దులకు నెహ్రూ ప్రయాణం

న్యూఢిల్లీ, మే 4: భారత్ – నేపాల్ సరిహద్దులో గండక్ ప్రాజెక్టు నిర్మాణపనులు జరుగుతున్నవి. ఇవి పరిశీలించడానికి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, ఐ సీ ఎస్ అధికారి నిమానంలో బయలుదేరి వెళ్లారు. వారితోపాటు గూడా శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ కె. ఎల్. రావు, శ్రీ సుబ్రహ్మణ్యంగూడా వెళ్లారు.

కాశ్మీర్‌లో తిరుగుబాటు కథ వట్టి కట్టుకథ

అబ్దుల్లా విడుదలవల్ల భుట్టో వాదం దెబ్బతిన్నదని చాగ్లా

న్యూయార్క్, మే 4:

కాశ్మీర్‌లో తిరుగుబాటు కొనసాగుతున్నట్లు పాక్ విదేశాంగ మంత్రి చేస్తున్న వాదం శ్రీ షేక్ అబ్దుల్లా విడుదలతో వట్టిదని తేలిపోయిందని, అంతేగాక ఈ విడుదలవల్ల కాశ్మీర్‌లో పరిస్థితులు అతిప్రశాంతంగా వున్నట్లుగూడా విదితం అయిపోయిందని భారత విద్యామంత్రి శ్రీ చాగ్లా నిన్న న్యూయార్కుకు చేరుకున్న వెంటనే పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ స్పష్టంచేశారు.

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై చర్చకు శ్రీ భుట్టో ఈ "తిరుగుబాటు"ను గూడా ఒక కారణం పేర్కొనివున్నారు. కాని ఇప్పుడు శ్రీ అబ్దుల్లా విడుదలతో అవాదం భగ్నం అయిపోయిందని, కాశ్మీర్‌లో నిజంగా పరిస్థితులు విషమంగా వుంటే ప్రభుత్వం అయన్ను విడుదలచేసి వుండేదికాదుగదా అని శ్రీ చాగ్లా అన్నారు.

భారతదేశంలో కాశ్మీర్ అంతర్భాగమన్న భారత ప్రభుత్వవాదంలో మార్పులేదని, ఇప్పుడు మండలి సమావేశం, చర్చ అవసరమని గూడా భారత్ అభిప్రాయమని శ్రీ చాగ్లా విశదం చేశారు.

శ్రీ అబ్దుల్లా విడుదల మండలి చర్చలో మంచి ముద్రవేయగలదని, మంచి ఫలితాన్ని తేగలదని తాము ఆశిస్తున్నామన్నారు.

భద్రతామండలిలో మంగళవారం మధ్యాహ్నం ప్రారంభమయ్యే కాశ్మీర్ సమస్యపై చర్చలో పాల్గొనే నిమిత్తం శ్రీ చాగ్లా ఇప్పటికి వచ్చారు. ఆయన ఇంకా ఇట్లా అన్నారు.మండలిలో ఇప్పుడు ఈ చర్చనుభారత దేశం కోరితెచ్చుకోలేదు. ఇందులోకి భారత దేశాన్ని పాకిస్తాన్ ఈడ్చింది. ఈ వ్యవహారంలో మండలి ఏమోచెయ్యాలని భారత్ కోరడం లేదు. మాసంగతులు మేము చూచుకునేందుకు మమ్మల్ని మాదారిని పోనీయండిఅని మాత్రమే మేము చెబుతున్నాము.

"కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణచేసింది. ఈ అసలు విషయాన్ని అంతా అనుకొని మరచిపోతున్నారు. పాక్ దురాక్రమణను గురించి భారత్ ఈ మండలికి ఫిర్యాదుచేసింది. అదే భద్రతామండలి ఎజెండాలో విషయం. అప్పుడూ అంతే: ఇప్పుడూ అంతే.

"కాశ్మీర్‌లో తన సైన్యాలు వున్నాయని, తాను దురాక్రమణ జరిపానని పాకిస్తాన్ ఆమోదించింది.

'కాశ్మీరేగనుక భారతదేశంలో భాగంకాని పక్షంలో అక్కడ పాకిస్తాన్ దురాక్రమణ జరపడము, దానిని భారత్ ప్రతిఘటించడమూ అనేవి జరిగేవేకావు. ఇందువల్లగూడా కాశ్మీర్ భారత భూభాగం అని విదితం అవుతున్నది."

షేక్ అబ్దుల్లాకు నల్ల జెండాల ప్రదర్శన

నాగపూర్, మే 4: షేక్ అబ్దుల్లా శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో కలిసి రాత్రి నిమానంలో ఢిల్లీనుంచి యిక్కడకువచ్చి వెంటనే వార్ధాకు బయలుదేరివెళ్లారు. ఆయన కార్యాలయాచార్య వినోబాభావేను కలుసుకుంటారు.

నిమానం క్రిందకు దిగటంలోనే హిందూ మహాసభ తాలూకు పదిమంది కార్యకర్తలు షేక్ అబ్దుల్లాకు నల్లజెండాలతో ప్రదర్శనం జరిపారు. హిందూమహాసభ నాగపూర్‌శాఖ కార్యదర్శి శ్రీ నిత్రప్ సావర్కార్ ఆ జట్టుకు నాయకత్వం వహించారు.

"షేక్ అబ్దుల్లా నశించాలి" "కాశ్మీర్, భారత్‌లు వేరుకాదు." హిందూద్రోహి జయప్రకాశ్ నశించాలి" అని పిరుపునినాదాలుగూడాచేశారు.అయితే బందోబస్తు ఏర్పాట్లమూలంగా షేక్ అబ్దుల్లా యీ ప్రదర్శకులను దర్శించలేకపోయారు.

లైసెన్సింగ్ ఉత్తర్వుల అమలులో సహకారం

ప్రభుత్వానికి అఖిలభారత ధాన్యం వర్తకుల మహాసభ అభయం : ధరలపై విమర్శ

న్యూఢిల్లీ, మే 4: ప్రభుత్వం ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకొని లైసెన్సింగ్ ఉత్తర్వులు అమలు కావడానికి ప్రభుత్వంతో సహకరించేందుకు అఖిల భారత ధాన్యపు వర్తకుల ఆరవమహాసభ నిన్న తీర్మానించింది.

ఉత్తరుపులోని విజయధరలు ముఖ్యంగా ధరావతుకు సంబంధించినవి అన్యాయమని సభవారు విశదపరచారు.

సమందం నిర్మాణం మొత్తంమీద అపార వ్యవస్థకు విరోధించి గోధుమవ్యాపారానికి కీడు కలుగజేయగలదని మరొక తీర్మానంలో పేర్కొన్నది.

ధరలలో అవ్యవస్థను ఉపయోగిస్తూ మిగులు ప్రాంతాలలో గోధుమధర బాగా పడిపోయి-దక్షిణ ప్రాంతాలలో బాగా పెరిగిందని పేర్కొన్నది.

కొత్తపంటను నష్టిలోపెట్టుకొని మండలాల ఏర్పాటుపై, పునరాలోచన జరపవలసిందని ప్రభుత్వాన్ని కోరింది.

కర్మకులను వీరు. ఫెడ్డిలైజర్లు, వ్యవసాయసామగ్రి, నిత్యవాలు ముట్టుగునని సరిగా సమయానికి అందుబాటులేదని ఉత్పత్తికి సంబంధించిన తీర్మానంలో మహాసభ విమర్శించింది.

ఆహారధాన్యాల ధరలు పెరిగినందుకు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ అంతరాష్ట్ర, అంతర రాష్ట్ర "ఎగుమతులను" నిషేధించడమే ఇందుకు మూలకారణమన్నది.

ప్రస్తుతం భూటాన్‌కు చైనాభయం లేదు

లోక్‌సభలో లాల్ బహదూర్ హామీ: దోర్జీ హత్యపై సభ్యుల ప్రశ్నపరంపర

న్యూఢిల్లీ, మే 4:

ప్రస్తుత తరుణంలో చైనా భూటాన్‌లో ఎటువంటి విద్రోహ కార్యకలాపాలను సాగించే భయంలేదని ప్రత్యేకశాఖ లేని మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో హామీ యిచ్చారు.

ఇటీవలజరిగిన భూటాన్ ప్రధాని హత్యతో చైనా ప్రమేయం ఉన్నదని ప్రభుత్వం నమ్ముతున్నదాఅని శ్రీ హెచ్. పి. బారువా, శ్రీ డి. సి. శర్మ ప్రభృతులు ప్రశ్నించారు.

ఈ హత్యలో చైనీయులపాత్ర ఎంతవరకు ఉన్నదో అవ్యక్తంగా చెప్పగలస్థితిలో లేమని శ్రీ శాస్త్రి జవాబియ్యారు. ఎక్కడైనా అల్లకల్లోలం ఏర్పడినప్పుడు చైనా తనలాభం చూసుకోవటానికి సిద్ధంగా ఉంటుందని, అయితే భూటాన్‌లో విద్రోహచర్యలు సాగించటానికి చైనా ప్రత్యేక ప్రయత్నమేదో చేస్తున్నట్టు తమకు తోచటంలేదని ఆయన చెప్పారు.

భూటాన్ ప్రధాని హత్యనుగురించి ఇంకా దర్యాప్తులు సాగుతూనే ఉన్నందున ఈ విషయమై ఖచ్చితంగా ఏ సంగతీ చెప్పటం సాధ్యంకాదని ఆయన తెల్పారు. ఈ విషయంలో భూటాన్ ప్రభుత్వం ఎటువంటి సహాయాన్ని కోరినా యివ్వటానికి భారత్ సిద్ధంగా ఉన్నదని ఆయన చెప్పారు. భారత్ భూటాన్ ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు నడుపుతున్నదని, ఆవసరమని భావించినప్పుడు తగు సహాయాన్ని అందిస్తుందని ఆయన తెల్పారు.

ఏప్రిల్ 13 వ తేదీన ఉపసేనాధిపతిని ఆకస్మికంగా చేయటానికిముందు భూటాన్ రాజధానిలో పరిస్థితులు క్లిష్టావస్థను చేరుకున్నప్పుడు భారత ప్రభుత్వం పరిస్థితి పొద్దుమీటితే జోక్యం కల్గించుకోవలసిందిగా తన సైన్యాలకు ఆదేశమిచ్చిందా అని శ్రీ జి. జి. స్వెల్ ప్రశ్నించారు.

భూటాన్ ప్రభుత్వం భారత ప్రమేయాన్ని కోరిందా లేక ఈ హత్యవల్ల భారత భద్రతకు ఏర్పడిన అపాయాన్ని గుర్తించి భారత్ ఈ నిర్ణయం తీసుకున్నదా అని కూడా ఆయన అడిగారు.

శ్రీ స్వెల్ అంటున్నదంతా పూర్తిగా నిజంకాదని, ఈ విషయంలో ఒకవేళ ప్రభుత్వానికి అవ్యక్తమైన సమాచారం తెలిసివున్నా ఈ తరుణంలో దానిని తాము సభకు నివేదించలేదని శ్రీ శాస్త్రి తెల్పారు.

భూటాన్‌లో పరిస్థితులను గురించి భారత దేశం జాగ్రత్తగా, నష్టిహితంగా వుంటున్నది. ఎప్పటికప్పుడు అక్కడి సంగతులు తెలుసుకుంటున్నాము.

భూటాన్ ప్రభుత్వం ఎటువంటి సహాయం అడిగితే, అటువంటి సహాయం చేయడానికి సిద్ధంగా వున్నాము. భూటాన్ భద్రత, సంరక్షణ భారతకు అతి ప్రధానమైన విషయాలు భూటాన్ పరిస్థితి రాజుగారి ఆదుపులోవుంది. అందువల్ల దానిని గూర్చి మనం భయపడవలసిన అవసరం కన్పించదు.

శ్రీ దోర్జీహత్యపై రెండు ప్రత్యేక ప్రశ్నలు వేయబడినాయి. శ్రీ డి. సి. శర్మ వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, భూటాన్ ప్రధాని హత్యచేసిన వ్యక్తి అస్సాం రైఫిల్సులో పనిచేసి వున్నవాడుకాదని, అతడు అస్సాం రైఫిల్సులో ఉద్యోగంలో ఎప్పుడు లేడని విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ విశదం చేశారు.

భూటాన్ ప్రధాని హత్యకు సంబంధించి జరిగిన నేర పరిశోధనలో భూటాన్ కు భారతదేశం ఎటువంటి సహాయాన్ని శోధనలేదని అటువంటి సహాయం కోసం భూటాన్ ప్రభుత్వం భారత్‌ను అర్థించివుండలేదని శ్రీ హెచ్. పి. మథుర్ ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి మీనన్ విశదచేశారు అయితే కీ. శే. దోర్జీగారి సోదరుడు అడిగిన కారణంచేత పశ్చిమబెంగాల్ ప్రభుత్వం రెండు పోలీసు శవకాంను పంపించింది అన్నారు

శ్రీ దోర్జీ హత్యలో చైనాకు సంబంధం వున్నట్లు తేలిందా? పాలకులకి ఆత్రయత ఇస్తానని చైనా అన్నదా! అని శ్రీ శర్మ ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆటువంటివిషయం ఏమీ తేలలేదని, దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నదని శ్రీమతి మీనన్ అన్నారు.

భూటాన్ ప్రధాని దారుణహత్య, జుగుప్సాకరమైన హత్య చైనా దుర్రాక్రమణయొక్క విలసనము, విస్తరణము మాత్రమేనని, పరిహద్దుల్లో కర్రోలాన్ని తెచ్చిపెట్టి, అధికార పరివర్తనాన్ని తెచ్చిపెట్టడంకోసం ఇది జరుపబడిందని, ఇది ఇట్లా అన్నదృష్టిలో ఈవ్యక్తి హారాన్ని విదేశాంగ శాఖవారు చరిశీలన చేశారా అని శ్రీ మధుర్ అడిగారు

ఇప్పుడు జరుగుతున్న దర్యాప్తు పూర్తి అయిన తర్వాతగాని, ఇందులో చైనా చెయ్యి వున్నది లేదని తెలియదని అంతేగాక వ్యక్తిగతమైన కారణంగాక ఈ హత్యకు వేరే కారణాలు వున్నదీ, లేనిదీగూడా అప్పుడు మాత్రమే తేలుతాయని శ్రీమతి మీనన్ సమాధానం ఇచ్చారు

ఇట్లా దర్యాప్తు పూర్తి అయ్యేదాకా భారత ప్రభుత్వం పరిక్షిస్తూ కూర్చోవలసిందేనా? ఇందులో భారత్‌కు స్వతంత్ర బాధ్యత అంటూ ఏమీలేదా?అన్న ధోరణిలో శ్రీ మధుర్ కొంచెం కోపంతో ప్రశ్నించారు

శ్రీమతి మీనన్ ఇట్లా సమాధానం ఇచ్చారు: 'ఇది భూటాన్ అంతరంగిక వ్యవహారాలకు సంబంధించిన విషయం. అందువల్ల ఆ ప్రభుత్వం ఈ వ్యవహారాన్నిగూర్చి పూర్తి రహస్యం, పూర్తి మదింపు జరిపేదాకా భారత దేశం వేచివుండవలసిన అవసరంవుంది."

భూటాన్, భారతదేశాల మధ్య చెల్లుతున్న ప్రస్తుత ప్రవర్తనకి భంగం కల్గించాలనే ఉద్దేశాలతో అక్కడ తిరుగుబాటులోడి అధికార పరివర్తనంకోసం ప్రయత్నం జరగగల అవకాశం ఉన్నదన్నవార్త ఏదన్నా ముందుగా ప్రభుత్వానికి దౌత్య పర్యాలద్వారా అందిందా అని శ్రీ ఇంద్రజిత్‌గుప్త ప్రశ్నించారు.

భూటాన్ ప్రధానమంత్రి హత్యచేయబడినారు గనుక అక్కడ ఏదో జరగవచ్చునన్న అనుమానం కల్గినమాట నిజమేనని, అంతకుమించి అధికార పరివర్తనంపై ఎటువంటి సూచన లేదని శ్రీమతి మీనన్ సమాధానం చెప్పారు.

హిమాలయ రాజ్యాలలో మంచి నిర్మాణకున్న స్థేహపూర్వకంలో భూటాన్ మణిపూసవంటిదిగనుక, చైనా దండయాత్ర అనంతరం భూటాన్‌కు సంబంధించి ప్రత్యేకమైన జాగ్రతలు పడటం ఏమన్నా జరిగిందా అని శ్రీ బోసీం అల్వా ప్రశ్నించారు.

అందుకు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇట్లా సమాధానం ఇచ్చారు: 'భూటాన్ ప్రధాని సంరక్షణబాధ్యత పూర్తిగా భూటాన్ ప్రభుత్వానిది. అయితే అందుకు కలిసివచ్చిన పరిస్థితులు అక్కడ గడుపుతూ వుండేవారు. అటువంటి పరిస్థితులలో అందుకు సంరక్షణకు గట్టి కట్టు దిట్టాలు, బందోబస్తూ జరుపబడుతూ వుండేవి.

ఆరేళ్ళు ప్రయాణం చేసిన పోస్టుకార్డు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 3 1958 జనవరి 11 వ తేదీన శ్రీ వి పి రావు వారి ఎం. ఎల్. సీ. పేరిట వ్రాయబడి విజయవాడలో పోస్టు చేయబడిన ఒక పోస్టుకార్డు 1964 మే 2 వ తేదీన హైదరాబాదులో చేరుకున్నది హిమాయత్ నగర్‌లో రాష్ట్ర ఉపాధ్యాయుల సమస్యా కార్యాలయానికి ఈ కార్డు బట్వాడా చేయబడింది

కార్డుపైన చిరునామాలో వ్రాయబడి ఉన్న దబీర్‌పురాలో చిరునామా దారు ఇప్పుడు నివసించటంలేదు అయినప్పటికీ 6 సంవత్సరాలు దాటిన తర్వాత చివరకి కార్డు గమ్యస్థానాన్ని చేరుకున్నది.

మద్రాస్‌లో షేక్ అబ్దుల్లా కార్యక్రమం

మద్రాస్, మే 4: షేక్ అబ్దుల్లా రేపు ఉదయం 6 గంటలకు నాగపూర్‌నుండి విమానములో ఇక్కడికివస్తారు ఉదయం 8 గంటలకు కర్మికార్మికులతో శ్రీ సి. రాజగోపాలాచారిని కలుసుకుంటారని తెలుస్తోంది. ఆయన మరల మధ్యాహ్నం బయలుదేరి ఢిల్లీవెడతారు.

భక్త్యాంజలి:



శ్రీ కందేరి మునస్వామి నాయుడు
వేపగుంట, చిత్తూరుజిల్లా.
(జననం:1-7-1900) 1954 మే 4వ తేదీ కీర్తిశేషులైరి. వారి ఆత్మకు శాంతికలుగుగాక!
ఇట్లు,
శ్రీమతి కందేరి లక్ష్మమ్మ.
శ్రీ కె. సుందరయ్య నాయుడు.
శ్రీ కె. వెంకట్రామ నాయుడు. బి. ఎ.
శ్రీ కె. నరసయ్య నాయుడు బి.వి.యస్‌సి.
శ్రీ కె. తిరుమలయ్య నాయుడు.
కుమారి కె. పుష్పలత.

* వర్గ ప్రకటనలు *

నోటీసు

టి టి. దేవస్థానములు. తిరుపతి

తిరుమల, కళ్యాణకట్ట ఆవరణమునందు యీ క్రింది రకముల తల వెంట్రుకలు, తేదీ 10-5-64 సా॥ 4 గంటలకు, బహిరంగ వేలము చేయబడును. వేలము షరతులు వేలము పాట ముందుగా పాటదార్లు యెఱుక నిమిత్తం చదువబడును.

1. నిడువు వెంట్రుకలు
2. కుబుసవెంట్రుకలు
3. తుక్కు.

24-4-64 తిరుపతి } బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. (44) 1963-1964
గ్రూపు IV సర్వీసెస్
(ఎస్.ఎస్.ఎల్.సి. స్టాండర్డు)
ఎగ్జామినేషన్, 1964

క్రింది ఉద్యోగముల నియామకమునకు 1964 సంవత్సరము ఎస్. ఎస్. ఎల్. సి. స్టాండర్డులో జరుపబడు పోటీ పరీక్షను గూర్చి 21-3-64, 23-3-64, మరియు 25-3-64 వ తేదీ వార్తాపత్రికలలో ప్రకటించబడిన కమిషన్ ప్రకటన ప్రకారము దరఖాస్తులందుకొన నిర్ణయించబడిన ఆఖరు తేది 30-4-64 సాయంత్రం 5 గంటలవరకు పొడిగించడమైనది.

(1) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీసుల్లో లోయర్ డివిజన్ గుమాస్తాలు
(ఎ) సెక్యూరిటీ డిపాజిటు చేయవలసిన వి
(బి) సెక్యూరిటీ చేయనవసరము లేనివి.

(2) ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీసులలో టైపిస్టులు, స్టెనో టైపిస్టులు.

తమ అధికారుల ద్వారా దరఖాస్తులను అందుకొనుటకు ఆఖరుతేది 30-5-64 సాయంత్రము 5 గంటలు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

1964—65 వ సంవత్సరమునకు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషను వారి దిగువ తెలిపిన బస్ స్టాండ్‌లలో కాంటీనులు, బుక్ స్టాల్సు వగైరాలను కాంట్రాక్టు పద్ధతిన నడుపుటకు నిర్ణీతఫారములో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వివరములు యీ క్రింది ప్రకారము వుండగలవు:—

సెంట్రల్ డివిజన్
పటన్‌చెరు - టీ స్టాల్.
తెలంగాణా డివిజన్
కరీంనగర్ — బుక్ స్టాలు
మేడక్ — కిల్లీ కొట్టు
వనపర్తి — బుక్ స్టాలు
హనుమకొండ — బుక్ స్టాలు
కృష్ణా డివిజన్
జగ్గయ్యపేట — కాంటీన్, వండ్ల దుకాణం, కిల్లీ కొట్టు
గుంటూరు డివిజన్
రేపల్లె — కాంటీన్, కిల్లీ కొట్టు
మార్టేరు — కాంటీన్, కిల్లీ కొట్టు
వరసారావుపేట* — కాంటీన్, * బుక్ స్టాలు, వండ్ల దుకాణము, కిల్లీ కొట్టు.
చీరాల* — కాన్ టీన్, బుక్ స్టాలు, వండ్ల దుకాణము, కిల్లీ కొట్టు.
గుంటూరు* — కాన్ టీన్, బుక్ స్టాలు, వండ్ల దుకాణము, కిల్లీ కొట్టు.

* ఈ బస్ స్టాండులలో ఆవరణలు లేదు
30-4-1964 నాటికి పూర్తి కాగలవు.

టెండరు ఫారములు ఆ యా డివిజనల్ కంట్రోలర్ల వద్దగాని లేక ఆ యా డిపో సూపర్‌వైజర్-ఇన్-చార్జిలవద్దగాని లభించును. పూర్తి చేయబడిన టెండర్లు డివిజనల్ కంట్రోలర్కు 15-5-1964 తేది మ॥ 12 గంటలలోగా అందునట్లు పంపవలెను.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

టెండరు నోటీసు

1(ఇదివరలో మాదిరిగా తెలంగాణాలోని భారతీయ వైద్య మండలికి ఆయుర్వేదం, యునానీ వైద్యం లకు వేర్వేరుగా' ఆ వైద్య విధానాల్లో పండితులైన ఇద్దరిని డెప్యూటీ డైరెక్టర్లుగా నియమించాలి. ప్రస్తుతంఉన్న ప్రత్యేకాధికారి వద్దతిని రద్దు చేయాలి (2) తెలంగాణాలో తక్షణం తగు స్థలాలను ఎన్నిక చేసి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలకు, ఆయుర్వేద ఫార్మశీ, ఆయుర్వేదఆస్పత్రులను శాశ్వత భవనాలను నిర్మించాలి.

(3) హైదరాబాదు, సికింద్రాబాదులో రెండు ఆయుర్వేద ఆస్పత్రులను నెలకొల్పాలి. (4) ఆంధ్ర ప్రదేశ్ శాసనసభత్తు సభ్యులిగా రాష్ట్రంలోని ఆయుర్వేద పండితులలో ఒకరి నామినేట్ చేయాలి. (5) రాష్ట్ర ప్రభుత్వియమించిన ఆహార ఆరోగ్య సంఘాలలో జిల్లా సమితులు, బ్లాకుడెవలప్‌మెంటు కమిటీలు, గ్రామ పంచాయతీలలో అర్హత కల ఆయుర్వేద వైద్యులను నియమించాలి. హైదరాబాదు లోని పరిశోధన కేంద్రంలో సక్రమమైన పరిశోధన జరిగేట్లు చూడాలి.

"'శుద్ధ ఆయుర్వేద' అభివృద్ధికి మీ ప్రభుత్వం తగు సహాయాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాం.'

కావలెను

ఆంధ్రా యూనివర్శిటీ

ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరు యందు దిగువ తెలిపిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఇంజనీరింగ్ కాలేజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ సెక్షనుయొక్క వర్క్‌షాపు సూపరింటెండెంటు.
జీతం స్కేలు : రు. 500-30-800.
అర్హతలు : ఆంధ్రా యూనివర్శిటీకి చెందిన మెకానికల్ ఇంజనీరింగులో బి.ఇ. డిగ్రీ లేక ఇతర సమాన అర్హత.
అనుభవము : గుర్తించబడిన వర్క్‌షాపునందు కనీసము 5 (అయిదు) సం॥ములకు తక్కువకాని ప్రత్యక్ష అనుభవము. వీటికి బదులు ఇంజనీరింగు కాలేజీలో బి.ఇ. డిగ్రీ తరగతులకు వర్క్‌షాపు తరగతులలో ప్రాక్టికల్ మరియు థియరీ నిర్వహణములో అనుభవం 5 సం॥లకు తక్కువ కాకుండా వున్నచో పైన తెలిపిన అర్హతకు సమానముగా యెంచబడును.

2. అప్లయిడ్ ఫిజిక్స్ డిపార్టుమెంటునకు గ్లాస్ మెకానిక్. జీతం గ్రేడు : రు. 135-5-170-7½-185 స్కేలు అమలులోనున్న రేట్లప్రకారం డి. ఎ. & సి. ఎ.
అర్హతలు : అభ్యర్థులు VI ఫారము వరకు చదువుకొని యుండి, కటకములు, అద్దములు, పట్టకముల ఉపరితలములు పాలిషింగ్ మరియు గ్రైండింగ్‌లలో అనుభవం కలిగియుండవలెను. దానితోపాటు సాధారణ వర్క్‌షాపు పనిముట్లను, మెకానిక్స్‌ను ఉపయోగించుటలో అనుభవం కలిగి యుండవలెను. అభ్యర్థులకు పూర్వ అనుభవము వున్నయెడల ప్రాముఖ్యం ఇవ్వబడును.

అభ్యర్థులు 25—40 సం॥ముల మధ్య వయస్సు కలిగివుండవలెను. ఉద్యోగములోవున్న వారు తమ దరఖాస్తులను తమ అధికారుల ద్వారా పంపవలెను.

పై రెండు ఉద్యోగములకు దరఖాస్తులు రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్శిటీ వారికి 18-5-64 తేదీన గాని, అంతకు ముందుగా గాని చేరవలెను.

నం. ఎం. వి. రాజగోపాల్,
వాల్తేరు. } రిజిస్ట్రార్,
27-4-64 } యూనివర్శిటీ ఆఫీసు.

ఆయుర్వేద వైద్యం: రాష్ట్ర ప్రభుత్వం అశ్రద్ధ

ముఖ్యమంత్రికి విజ్ఞప్తిపత్రం: ఆయుర్వేదం అభివృద్ధికి సూచనలు

('ఆంధ్రపత్రిక' వ్రతినిధి)

హైదరాబాదు, మే 3: స్వాతంత్ర్యం వచ్చి 16 సంవత్సరాలు నిండినా విదేశీవైద్యం ఎల్లోపతితో పోల్చిచూస్తే ఆయుర్వేదానికి పెట్టిన ఖర్చు లెక్కపెట్టతగినది కాదని ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అధ్యక్షుడు శ్రీ వి. టి. వి. రామానుజస్వామి, భారతీయ వైద్యమండలి సభ్యుడు శ్రీ ప్రద్యుమనాచారి ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

సంచమ వేదమనబడే ఆయుర్వేదం అభివృద్ధికి జాతీయ ప్రభుత్వం తగినంత శ్రద్ధ చూపించక పోవటం విచిత్రంగా ఉన్నదని వారు వ్యాఖ్యానించారు.

విజ్ఞప్తి పత్రంలో ఇంకా ఇలా ఉన్నది :— "ఇదివరలో ఆంధ్ర ఆయుర్వేదాభివృద్ధికి చేసిన సేవ మీకు తెలిసినదే. ఆంధ్ర ప్రాంతంలోఅమూల్యమైన మూలికలు ఉన్నాయి, గొప్ప పరిశోధనలు జరిగాయి.

'ఆయుర్వేదం, యునానీం అభివృద్ధికి నేడు ఆంధ్ర ప్రదేశ్‌లోరెండుబోర్డులు ఉన్నాయి. కాని ఆంధ్ర ప్రదేశ్‌లో వైద్యశాస్త్ర జ్ఞానం లేని వ్యక్తిని ఆయుర్వేదం అభివృద్ధిని ప్రతిఘటించే వ్యక్తిని ప్రత్యేక అధికారిగా నియమించారు. తత్ఫలితంగా సక్రమంగా లేని విధివిధానాలు అమలు చేయటం భారతవైద్యం అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను దుబారా చేయటం జరిగింది.

"అందు వల్ల ఆయుర్వేదం అభివృద్ధికి ఈ క్రింది సూచనలను రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతున్నాం.

1(ఇదివరలో మాదిరిగా తెలంగాణాలోని భారతీయ వైద్య మండలికి ఆయుర్వేదం, యునానీ వైద్యం లకు వేర్వేరుగా' ఆ వైద్య విధానాల్లో పండితులైన ఇద్దరిని డెప్యూటీ డైరెక్టర్లుగా నియమించాలి. ప్రస్తుతంఉన్న ప్రత్యేకాధికారి వద్దతిని రద్దు చేయాలి (2) తెలంగాణాలో తక్షణం తగు స్థలాలను ఎన్నిక చేసి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలకు, ఆయుర్వేద ఫార్మశీ, ఆయుర్వేదఆస్పత్రులను శాశ్వత భవనాలను నిర్మించాలి.

(3) హైదరాబాదు, సికింద్రాబాదులో రెండు ఆయుర్వేద ఆస్పత్రులను నెలకొల్పాలి. (4) ఆంధ్ర ప్రదేశ్ శాసనసభత్తు సభ్యులిగా రాష్ట్రంలోని ఆయుర్వేద పండితులలో ఒకరి నామినేట్ చేయాలి. (5) రాష్ట్ర ప్రభుత్వియమించిన ఆహార ఆరోగ్య సంఘాలలో జిల్లా సమితులు, బ్లాకుడెవలప్‌మెంటు కమిటీలు, గ్రామ పంచాయతీలలో అర్హత కల ఆయుర్వేద వైద్యులను నియమించాలి. హైదరాబాదు లోని పరిశోధన కేంద్రంలో సక్రమమైన పరిశోధన జరిగేట్లు చూడాలి.

"'శుద్ధ ఆయుర్వేద' అభివృద్ధికి మీ ప్రభుత్వం తగు సహాయాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాం.'

రైల్వే ఆర్స్ అకాడమీ సాంస్కృతికోత్సవాలు

రైల్వే ఆర్ట్స్ అకాడమీ (మదరాసు) ఆధ్వర్యంలో ఇటీవల సాయంత్రం ఐ. సి. యస్. ఆడిటోరియంలో 'పునర్జన్మ' అనే నాటకం 'కసాయిగుండె' ఏకాంకికల ప్రదర్శన జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సుప్రసిద్ధ చలనచిత్ర దర్శకులు శ్రీ కమలాకర కామేశ్వరరావుగారు నాటకాలను శ్లాఘిస్తూ ఇందులో పాల్గొన్న నటీ నటులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు.

నాటి ముఖ్య అతిథి దక్షిణ రైల్వే ఎంప్లాయీస్‌సంఘం అధ్యక్షులు శ్రీ పి. సుబ్బరామయ్యగారు మదరాసు నగరంలోని తెలుగు సమాజాలను గురించి మాట్లాడుతూ, ఈ మద్రాస్ నగరంలోఉన్న తెలుగు సమాజాలన్నీ ఏటేటా ఉత్తమ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయక మన్నారు. రైల్వే ఆర్ట్స్ అకాడమీ కూడా తెలుగువాళ్లు నిర్వహిస్తున్న చిన్న సంస్థ. కోచ్‌ఫ్యాక్టరీ, దక్షిణ రైల్వేలలో ఉద్యోగం చేస్తున్న తెలుగు జాత్యాహిక యువ కళాకారులు కళాసేవ చేయాలన్న దృక్పథంతో స్థాపించబడిన సంస్థ. ఇవ్వాళ ఇంత చక్కని ప్రదర్శన లివ్వటం దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ సంఘం ఆధ్యక్షుడుగా నేను గర్విస్తున్నాను" అన్నారు.

రైల్వే స్కూళ్లలో తెలుగు తరగతులు

"దక్షిణ రైల్వే కేంద్ర కార్యాలయాలు, తెలుగు చలనచిత్రరంగం మదరాసులో ఉన్నందువల్ల ఎంతోమంది తెలుగువాళ్లు ఉద్యోగరీత్యా ఇక్కడ స్థిరపడటం జరిగింది. రైల్వే వాళ్లు నడుపుతున్న పాటశాలల్లో తెలుగు విద్యార్థులకోసం క్లాసులు నిర్వహించబడటం లేదు. మదరాసు ప్రభుత్వం కార్పొరేషన్ పాటశాలల్లో కూడా తెలుగు క్లాసులు అంతంత మాత్రమే. కొన్నిలక్షలమంది ఆంధ్రులునివసిస్తున్న ఈమహానగరంలో తమ మాతృభాషలో బోధనావకాశాలు లేక చాలా ఇబ్బందిదులు పడుతుండటం అందరం ఎరిగినదే. నగరంలో అక్కడక్కడ ఆంధ్ర సంఘాలు, సమాజాలు స్వంతంగా చిన్న చిన్న పాటశాలలు నిర్వహిస్తున్నాయి. తెలుగు రైల్వే ఉద్యోగులు ఒక తాటిమీద నిలబడి గట్టిగా కనీసం రైల్వే స్కూళ్లల్లోనైనా తెలుగు క్లాసులు నిర్వహింపబడేటట్లు చెయ్యటం ఏమంత కష్టసాధ్యంకాదు. తెలుగు సాహితీ సంస్కృతులు ప్రతిబింబించేటట్లు ఇల్లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తెలుగువాళ్ల సమావేశానికి దోహదం చెయ్యాలని అకాడమీ నిర్వాహకులను కోరుతున్నాను" అని శ్రీ సుబ్బరామయ్య చెప్పారు.

మద్రాసులో బొంబాయి సినీ నటీనటుల ముషాయిరా

మద్రాసు, మే 2 : సెప్టెంబరు, 12, 13 తేదీలలో రాజా అన్నామలై మందిరంలో సినీ నటుల "ముషాయిరా" ను సోషల్ ఎయిడ్ సొసైటీవారు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంలో సొసైటీ కన్వీనరు శ్రీమతి ఉస్మాన్ ఆలీఖాన్ గతరాత్రి వ్రతికాగోష్ఠి విందు ఏర్పాటు చేశారు.

ప్రారంభంలో శ్రీ అహమద్ మొహియుద్దీన్ మాట్లాడుతూ బొంబాయి చలనచిత్రరంగంలో ఆర్థికంగా ఇబ్బందుల నెదుర్కొంటూ ఆవదలో ఉన్న కళాకారులను ఆదుకునేందుకు మద్రాసులో శ్రీమతి ఉస్మాన్ ఆలీఖాన్ నెలకొల్పిన రెడ్‌క్రాస్ ఆస్పత్రి అభివృద్ధికి రోగుల సౌకర్యాలకుగాను ఈ ముషాయిరా జరిపిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మంత్రిణి శ్రీమతి జోతి వెంకటాచలం ప్రసంగిస్తూ ఇట్టి ప్రజోపయోగ కార్యాలకు అంతా సహాయపడాలని కోరారు. శ్రీమతి ఉస్మాన్ ఆలీఖాన్ కృషిని ప్రశంసించాడు. ముషాయిరా సందర్భంలో వెలువరించనున్న "సవనీర్"కు వ్యాపార వర్గాలవారు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ సయద్ ఆలీ మహమ్మద్ వందన సమర్పణ చేశారు.

విందు అనంతరం కుమారి మాధవి "జిప్సీ నృత్యం", "మార్వారీ నృత్యం" ప్రదర్శించింది. "ఈస్ట్ అండ్ వెస్ట్ కాంబినేషన్ డ్యాన్సు" ఇంకా సారంగపాణి, విఎస్ ఫర్వానా, సుశీల గారల పాటకచేరీ జరిగాయి.

ముషాయిరాలో పాలొనే నటీనటుల పేర్లు ఆగస్టులో ప్రకటించగలమని నిర్వాహకులు తెల్పారు.

ఉత్సవాలకు బందినీ మేరేమెహబూబ్ ఎన్నిక

జెకోస్లవేకియాలోని కార్లోవీ వారీలో జులై 4 నుంచి 19 వరకు జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు బిమల్‌రాయ్ హిందీ చిత్రం "బందిని" ఎన్నికయింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్' లో ఈ నెల 29 నుంచి జూన్ 25 వరకు జరిగే ఉత్సవంలో "మేరే మహబూబ్" ప్రదర్శించబడుతుంది.

షిల్లాంగ్, ఏప్రిల్ 29: భూటాన్ ప్రధాని శ్రీ దోర్జీని హత్య చేసినట్లు అనుమానించ బడుతున్న జాంబే అనేవాడు 1962 లో చైనా దాడి సందర్భంలో అస్సాం రైఫిల్సులో చేరి ఉన్నాడన్న వార్తలను వానిసీపాఅధికారవర్గంవారు ఖండించారు. అతను అస్సాం రైఫిల్సులో పని చేసి ఉండలేదని, అతను పని చేశాడన్న నిరాధారమైనదని వారు వివరించారు.

రాష్ట్రవార్తలు

అగ్ని బాధితులకు సహాయం

ప॥ గో॥ జిల్లా పరిషత్‌చే 4 వేలు మంజూరు

ఏలూరు, మే 2 : కోరుమామిడి గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో ఆస్తి పాస్తులు కోల్పోయిన 327 కుటుంబాల వారికి—స్త్రీలకు చీరలు, పురుషులకు లోపంతులు పంచిపెట్టే నిమిత్తము: రు. 4 వేల మొత్తాన్ని పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్ సమావేశం మొన్న మంజూరు చేసింది.

ఇలా మంజూరు చేయాలని శ్రీ లాసేటి వీరరాఘవులు (ఎం. ఎల్. ఏ) సిఫార్సు చేశారు.

ఏప్రిల్ 22 వ తేదీన కోరుమామిడి గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి 230 ఇండ్లు దగ్ధమైపోయినవి.

సాంద్ర వ్యవసాయ పథకం క్రింద ఈ జిల్లాకు మంజూరు కాబడిన 25 ట్రాక్టర్లను, తాడేపల్లిగూడెంలో వర్క్‌షాపులో ఉంచుటకు బదులు జిల్లాలోని సమితులన్నింటికీ సమితికి 1 చొ. న పంచి యిచ్చుటకు, ఆ ట్రాక్టరు సమితి వ్యవసాయ విస్తరణాధికారి స్వాధీనమందుంచి, వారి బాధ్యత వప్పగించుటకూ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నరసాపురం, ప్రక్కిలంక రోడ్డు మరమ్మతులకు 1,55,000 న్నూ, తాడిమళ్ల ఉన్నత పాటశాల భవనమునకు రు. 60000 మంజూరుచేస్తూ తీర్మానించాం.

వరుసగా 3 పరిషత్తు సమావేశములకు హాజరుకానందున తమ సభ్యత్వము గోల్పోయిన శ్రీ డి. వి. నరసింహరాజు, పి. నరసింహరాజు, శ్రీమతి పి. అమ్మన్నరాజాగార్ల సభ్యత్వాన పునరుద్ధరించారు. (స్వ. వి)

హనుమాన్ జంక్షన్‌లో చక్కెర ఫ్యాక్టరీకి యత్నం

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 30 : గుడివాడ, గన్నవరం, నూజివీడు, ఏలూరు తాలూకాల చెరుకు ఉత్పత్తిదార్లు శ్రీ యువనదల చినసుబ్బయ్యగారి పత్రంలో సమావేశమై ఈ ప్రాంతంలో చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణానికి తాము సహకరించగలమని వాగ్దానం చేశారు. మూడేళ్ల నుండి చెరుకు పండిస్తున్న యీ ప్రాంతంలో చక్కెర ఫ్యాక్టరీ స్థాపనకు ప్రభుత్వం అంగీకరించిందని, రైతుల నుంచి 25 లక్షల రూపాయల వాటా ధనం సేకరించవలసి ఉంటుందని, కృష్ణా—పశ్చిమ గోదావరి జిల్లాల కూడలి అయిన హనుమాన్ జంక్షన్‌లో దీనిని ఏర్పాటు చేస్తే బాగుంటుందనే విషయాలు ఈ సమావేశంలో వెల్లడి అయినాయి. ఈ విషయంలో అధికారులతో సంప్రతించడానికి శ్రీ డి. సత్యనారాయణరావుగారికి అధికారమిస్తూ తీర్మానించారు. హనుమాన్‌జంక్షన్ అభివృద్ధి సంఘం అధ్యక్షులు శ్రీ ఆలపాటి సత్యనారాయణ, శ్రీ మొవ్వా సత్యనారాయణగార్లు సమావేశానికి వచ్చిన రైతులకు స్వాగతం చెప్పారు.

విశాఖజిల్లాలో ఉత్తమ పంచాయతీ సమితి

రోలుగుంట సమితికి రు 10 వేలు బహుమతి

(వ్యక్తియ విలేకరి)

విశాఖపట్నం, మే 1 : విశాఖపట్నంజిల్లాలో రోలుగుంట పంచాయితీ సమితి 'ఉత్తమ' మైనదిగా నిర్ణయించబడినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువా రిచ్చిన బహుమతి మొత్తము రు. 10 వేలు ఆ సమితి అధ్యక్షుడు శ్రీ జి. కృష్ణనాయుడుకు అందజేయడమైనది.

ఈ సందర్భంగా శ్రీ కృష్ణనాయుడు జిల్లాలోని పంచాయితీ అధ్యక్షులకు జిల్లా పరిషత్ సభ్యులకు నిన్న విందుచేశారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ అదిల్‌జేగ్, గంటియాడ సమితి అధ్యక్షుడు శ్రీ యు. ఎస్. ఎస్. రాజాగార్లు శ్రీ కృష్ణనాయుడును అభినందించారు.

ప్రజలకు సక్రమంగా మంచినీటి సప్లయి

కాకినాడ మున్సిపల్ కమీషనర్ హెచ్చరిక

కాకినాడ, మే 2 : వాటర్‌వర్క్స్ ఎలక్ట్రిక్ పంపింగ్ మోటరు రీ వైండింగ్ ఛార్జీలు. 1800 లు మంజూరుచేస్తూ, వేసవి కాలములో పట్టణ ప్రజలకు కుళాయిల ద్వారా సక్రమంగా మంచినీటిని సరఫరా చేసే ఏర్పాటు కెట్టి ఆటంకాలు లేకుండా అత్యవసరంగా కృషిచేయాలని మొన్న పురపాలక సంఘ సమావేశములో కమీషనరు హెచ్చరించారు.

పురపాలక సంఘ సమావేశానికి ఉపాధ్యక్షుడు శ్రీ డి. చలపతిరావు అధ్యక్షత వహించారు. సెలక్షను గ్రేడు మునిసిపాలిటీగా కాకినాడను అప్‌గ్రేడ్ చేయుటకు నిరాకరిస్తూ, 24—4—64 తేదీ గల మెమొరాండంను పునరాలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ పురపాలక సంఘ సమావేశము తీర్మానించినది. తక్కువ జీతం ఉద్యోగులకు ఇండ్ల పథకం క్రింద వూడ్పు పనివారికి గృహనిర్మాణ పథకం అమలును పూర్తి చేయడానికి గడువును 31—3—65 వరకు పొడిగించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరడమైనది. సూర్యనారాయణమూర్తి పురంలో పార్కు నిర్మాణానికి మున్సిపల్ స్థలము చాలనందున, ప్రక్కనున్న రైల్వే స్థలమును ఉచితముగా ఇవ్వవలసినదిగా డివిజనల్ సూపరింటెండెంటును కోరుతూ తీర్మానించడమైనది. (స్వ. వి)

కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం

డాంగే ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 1 : అఖిలభారత స్టేట్ యూనియన్ కాంగ్రెసువారు ఢిల్లీలో ఏర్పాటుచేసిన మే దినోత్సవ మహాసభలో మాట్లాడుతూ భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ డాంగే—కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని,, అది హిందువులది గాని, ముస్లింలది గాని కాదని అది భారతదేశానిది అని వివరం చేశారు.

శ్రీ జయ ప్రకాశ్. శ్రీ అబ్దుల్లాలు ఏమి చెబుతున్నా దేశాన్ని మళ్లీ విభజనపాలు చేయడానికి భారత్ అంగీకరించదన్నారు.

ఈ మహాసభలో కాశ్మీర్‌ను గురించి అమెరికా సప్తమ నౌకాదళం వ్యవహారాన్ని గురించి తీర్మానాలు చేయబడినారు. కాశ్మీర్ వ్యవహారంలో పాశ్చాత్యరాజ్యాల భూమిక ఖండించబడింది. హిందూమహా సముద్రంలో సప్తమ నౌకాదళం సంచారం గూడా ఖండించబడింది.

ప్రణాళికా సంఘం సభ్యులకు అంగరక్షక

పత్రికావార్త ఖండన

న్యూఢిల్లీ, మే 1 : ప్రణాళికా సంఘం సభ్యులకు అంగరక్షక సౌకర్యాలు ఆ సంఘం కోరిందన్న పత్రికా వార్తలు నేడు ఖండింపబడినాయి. ప్రణాళికా సంఘం ఇటువంటి అభ్యర్థనను ప్రభుత్వానికి అందజేసే ఉండలేదని ఆ సంఘం తాలూకు వ్రతినిధి ఒకరు అన్నారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా ఈ విషయాన్ని గూర్చి వ్యాఖ్యానిస్తూ తనకు ప్రభుత్వం అటువంటి సౌకర్యాన్ని కూరుస్తామన్నా వద్దంటామనిఅన్నారు.

టేక్‌చంద్ సిఫార్సుల

పట్ల విమర్శ

మద్యనిషేధం గురించి టేక్‌చంద్ కమిటీ నివేదిక నిరాశాజనకంగా ఉందని అంధ్రప్రదేశ్ మద్యనిషేధ—తాటిబెల్లం అభివృద్ధి సంఘం అధ్యక్షులు శ్రీ సాధు సుబ్రహ్మణ్యం ఒక ప్రకటన చేశారు. మద్రాసు గుజరాత్ వంటి రాష్ట్రాలలో జయప్రదంగా అమలు జరిగితే ఆంధ్రలో ఎందుకు సాధ్యం కాదని వీరు ప్రశ్నించారు. కల్లు, సారాయి, దుకాణాలను ప్రభుత్వం వేలం చేయరాదని కోరారు. మహారాష్ట్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. మద్యనిషేధం అమలును పోలీసు శాఖకు వప్పగించాలన్న సూచనను కూడా ఖండించారు.

క్రీడారంగం

కుస్తీపెట్టు: న్యూజిలాండ్‌పై భారత్ ఘనవిజయం

న్యూఢిల్లీ, మే 3 : భారత్ - న్యూజిలాండ్‌లకు ఏర్పాటైన ఒకే ఒక కుస్తీ పెన్ పోటీలో భారత్ ఘనవిజయం సాధించింది. ఎనిమిది పౌట్‌లలో ఏడింటిని భారత్ గెలుచుకోగా ఒకటి "డ్రా" అయినది.

గెలుపొందిన భారతవస్తాదుల పేర్లివి : మాల్యా, బిషంబర్, జమ్‌ప్రకాశ్, ఉదయచంద్, భీమ్‌సింగ్, జీత్‌సింగ్, సురజ్ ఖాన్.

కెన్యాపై భారత హాకీజట్టు గెలుపు

ఏడవ టెస్టుపోటీలు

లక్నో, మే 3 : నేడిక్కడ సెంట్రల్ స్పోర్ట్స్ స్టేడియమ్: గ్రౌండ్‌లో జరిగిన ఏడవ హాకీటెస్టు పోటీలో భారత్ కెన్యాను 3 1 గోలులతో ఓడించింది.

ఇంతవరకు భారత్ నాలుగు టెస్టుపోటీలను, కెన్యా రెండింటిని గెలుచుకొన్నది. ఒకటి "డ్రా" అయినది.

నేటి పోటీలో భారతజట్టు పుల్‌స్కాక్ ధరంసింగ్ రెండుగోలులు, సెంటర్ ఫార్వర్డ్ హర్బీందర్‌సింగ్ ఒకగోలు సాధించారు.

సోబర్స్‌కు కెప్టెన్ గిరి

జార్జిటౌన్, బ్రిటిష్‌గయానా, మే 3 : వెస్టిండీస్ క్రికెట్‌జట్టు కెప్టెన్‌గా జి. సోబర్స్‌ను నియమిస్తూ అధికార ప్రకటన వెలువడింది. ఇంగ్లండులో పర్యటన అనంతరం సర్ ఫ్రాంక్ వారెల్ రిటైర్ అయినందున సోబర్స్‌ను ఎన్నుకొనడంజరిగింది.

27 సంవత్సరముల వయసుకల సోబర్స్ వెస్టిండీస్ టెస్టు క్రికెట్ ఆల్‌రౌండర్‌గా (సర్వతోముఖ ప్రతిభాశాలి) గణుతికెక్కారు. వచ్చే సంవత్సరం ఆరంభంలో ఆస్ట్రేలియనులు వెస్ట్ ఇండీస్‌లో పర్యటించనున్నారు.

భూటాన్ సరిహద్దుల్లో చైనా సైన్యం బెడద

గాంగ్‌టోక్, మే 1 : భూటాన్ వాయవ్య సరిహద్దుల సమీపంలోను, ఉత్తర సరిహద్దుల మధ్య ప్రాంతం సమీపంలో చైనా తమ సైన్యాలను కేంద్రీకరించి భూటాన్ సైన్యాన్ని భయభ్రాంతం చెయ్యాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నది.

భూటాన్ సరిహద్దు చౌకీల మీదకు బారుచేసి చైనావారు పెద్ద పెద్ద పిరంగులను పెట్టి ఉంచుతున్నారు. చైనాకు వ్యతిరేకులయిన వారిని బలపరిస్తే, ఏమి చేస్తామో చూచుకోండి అంటూ రేడియో ప్రసారాల ద్వారా భూటాన్ సరిహద్దు రక్షకులను బెదిరిస్తున్నారు.

చైనాలో టిబెట్టు తాను స్వరాన్ని స్పష్టించగలా మని గూడా రేడియో ద్వారా ప్రచారం చేస్తున్నారు.

భూటాన్ సరిహద్దుల సమీపంలో చైనా 40—45 సైనిక స్థావరాలను నెలకొల్పింది ఈ స్థావరాలు అన్నింటి దగ్గరకు మంచి రోడ్లు ఉన్నాయి. భూటాన్‌లో అటువంటి రోడ్లు సరిహద్దుల దాకా ఇంకా నిర్మాణం కాలేదు.

బషీర్ బాబా

మద్రాసు, మే 4 : సాయి తత్వ ప్రచారకులు బషీర్‌బాబా తమిళ, ఆంధ్రదేశములో పర్యటించి కడపనుంచి నిన్నసాయంకాలం మద్రాసు వచ్చారు. నందనం పబ్లిసానగర్ సి. ఐ. టి. నగర్‌లో (11 మోడల్ స్కూల్ రోడ్) బసచేశారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, మే 6

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 అన్

ప్రధాని నెహ్రూ వెంటనే రాజీనామా ఇవ్వాలి

రాష్ట్ర స్వతంత్రపార్టీ తీర్మానం: విదేశాంగ విధానంపై విమర్శ

(స్వకీయ ప్రతినిధి)

వెలూరు, మే 3: ప్రధాని శ్రీ నెహ్రూ వెంటనే తమ పదవికి రాజీనామా ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ద్వితీయమహాసభ తీర్మానించింది.

విస్తృతధ్యాన్నం 'నీరుకొండ రామారావు నగర్'లో శ్రీ కె. సుందరం అధ్యక్షతన జరిగిన పార్టీ ప్రతినిధుల సమావేశం ఆమోదించిన పై తీర్మానంలో ఇంకా యిలా పేర్కొనబడినది:

"ప్రధాని నెహ్రూ అధ్వర్యమున భారత్ విదేశాంగ విధానము విఫలమవుతూ వస్తున్నదని ఈ మహాసభ అభిప్రాయ పడుతున్నది. శ్రీ నెహ్రూ భారత్‌కు మిత్రులెవరో శత్రువులెవరో స్పష్టంగా తెలుసుకోవలేకున్నారు. ఒకవైపు ప్రజల, దేశముల్ల, మరోవైపు మూలపడ్డ సిద్ధాంతాలపట్ల భక్తి విశ్వాసాలు కల్గివుండటములో తికమక పడుతున్నారు. ఫలితంగా దేశానికి చాలా హానిజరిగింది. గతంలో ఆయనచేసిన మహత్తర కృషిని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యాన్నిగూర్చి ఆలోచించినమీదట, ఆయన మనదేశం ప్రధాని పదవిని నిర్వహించగల వ్యక్తి కాదని ఈ మహాసభ దృఢాభిప్రాయము. ఆయన వెంటనే రాజీనామా యీయాలని ఈ మహాసభ కోరుతున్నది.

చైనా దురాక్రమణ విషయంలో కేంద్ర ప్రభుత్వము, ప్రభుత్వ నాయకులు నిలకడలేని విధానాన్ని అనుసరించడం శోచనీయము. చైనా దురాక్రమణ విషయంలో ప్రజలను ప్రభుత్వం విపులపరచేసింది; అధికారపక్షము, కోల్పోయిన భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు అనుకూలమైన విధానాన్ని అయినా అనుసరించాలి. లేదా వెంటనే రాజీనామా అయినా యివ్వాలని ఈ మహాసభ కోరుతున్నది.

ముందుగా చేసుకున్న ఒప్పందము ప్రకారము పాకిస్తాన్ ముస్లింలు, పొరుగునవున్న భారత భూభాగాలకి వలసి వచ్చుటలము తీవ్ర ఆందోళన కరంగానున్నది. కేంద్ర ప్రభుత్వం; తక్కిన రాష్ట్ర ప్రభుత్వాలు యీ ముస్లింల వలసను అరికట్టు జాతకపోవడం విచారకరము, పాకిస్తాని ముస్లింలు భారత్‌లోనే నివాసముటూ వుండటము దేశక్షేమకు, ప్రజలలో శాంతికి హానికరము. గనుక, యికముందు ముస్లింల వలసను అరికట్టేందుకు, యిప్పటికే భారత్‌లో ప్రవేశించినవారిని 'నిర్జలస్థంగా పంపివేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకోవాలి.

పాకిస్తాని దోపిడిదారులమండి భారతప్రజల ఆస్తులను సంరక్షించడం తమ బాధ్యత అని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తెలుసుకోవాలి. ఈ విషయంలో ఎలాటి వైఫల్యము సంభవించినా అధికారులపై వ్యక్తులు వెంటనే రాజీనామా యివ్వాలి.

జరుగనున్న పంచాయతీఎన్నికలలో, స్వాతంత్ర కాంగ్రెసువాదులకు అనుకూలంగా వుండేట్లుగా ఓటర్ల జాబితాలనుండి సరైన ఓటర్ల పేర్లను తొలగించడంలోను, వాలాపండి బినామీ ఓటర్ల పేర్లను చేర్చడంలోను రాష్ట్ర ప్రభుత్వము పాత్రికంగా వ్యవహరించడం శోచనీయం. అధికారపార్టీ చేసిన అక్రమాలను ఎలెక్షన్ కమీషనర్ విచారించి, ఓటర్ల జాబితాలను సరిచేయాలి.

గోదావరి నదిపై రైలు-రోడ్డు వంతెన

క్రింది విధంగా కోరుతూ ప్రతిపాదించబడిన తీర్మానాలను ఆమోదించడమైనది.

"రాష్ట్రప్రభుత్వం యిస్తానన్న మెట్టాన్ని అంగీకరించి, గోదావరి నదిపై రైలు-రోడ్డు వంతెనను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వము కోరుతున్నాము.

సుప్రీంకోర్టు ఉత్తర్వు దృష్ట్యా ప్రైవేటుబస్సు అవరేటర్లు కొత్తమోటారు బండ్లను కిరీదు చేయడంలో పెద్దమొత్తాలు పెట్టుబడిచేశారు. గనుక, సుప్రీంకోర్టు ఉత్తర్వు దృష్ట్యా, కర్నూలు జిల్లాలో బస్సు పర్మిట్లు జాతీయాకరణ నిర్మలయాన్ని రద్దు చేయాలని కోరుతున్నాము.

నాగార్జునసాగర్, వంశధార, తుంగభద్ర ఎగువకాల్వ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వము తీసుకోవాలని కోరుతున్నాము.

బంగారు కంట్రోలు ఉత్తర్వును రద్దు చేయువలెనని, ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలము ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

తీరభిక్షాసంస్థ పరిపాలనా యంత్రాంగాన్ని కేంద్రీకృతం చేయడాన్ని ఈ మహాసభ వ్యతిరేకిస్తున్నది."

రాష్ట్ర స్వతంత్రపార్టీ ప్రతినిధుల సమావేశానికి చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు, గుంటూరు, నెల్లూరు, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, వరంగల్, విశాఖపట్నం, హైదరాబాద్ జిల్లాలనుండి 300 మంది ప్రతినిధులు హాజరైనారు. హాజరయినవారిలో శ్రీయుతులు ఎన్. వెంకటకృష్ణం నాయుడు (చిత్తూరు), డి. నరసింహం (నెల్లూరు), డి. అళ్వత్తన్న (అనంతపురం), ఎ. ముకరాజు (తూ. గో.), చర్లపల్లి నాగభూషణం, నాగిని వెంకయ్య, చలమారెడ్డి (నెల్లూరు), సూర్యదేవర రాజ్యలక్ష్మి (హైదరాబాద్), ఎస్. జగన్నాథం (శ్రీ కాకుళం), బి. వి. శివయ్యగార్లు వున్నారు. అధ్యక్షోపన్యాసం (విస్తృతమైన చర్చ జరిగింది.)తో ప్రతినిధుల సమావేశము ముగిసినది.

జూన్‌లో మహేంద్ర పాకిస్తాన్ యాత్ర

భాట్మండు మే 1: నేపాల్ రాజు శ్రీ మహేంద్ర జూన్‌లో పాకిస్తాన్ వెళ్ళి శ్రీ ఆయూబ్ ఖాన్‌తో చర్చలు జరుపుతారని వేడిక్కడ వెల్లడైంది. ఆయన పాకిస్తాన్‌లో రెండు రోజులు ఉంటారు.

ఈ వార్త సమసరించి రాజ దంపతులు ఒక వారం రోజులు పశ్చిమ జర్మనీలో అధికార హోదాలో పర్యటిస్తారని, పారిస్, జెనీవా, మాడ్రిడ్, రోమ్‌ల్లో కొద్దిరోజులు ఉంటారని, తిరుగు ప్రయాణంలో పాకిస్తాన్‌ను సందర్శిస్తారని తెలుస్తున్నది.

బాన్‌కు వెళ్ళే మార్గంలో వారు న్యూఢిల్లీలో ఒకరాత్రి ఉంటారు.

ఈ పర్యటనలో రాజు వెంట విదేశాంగ మంత్రి శ్రీ కీర్తి నిధి బిస్టా, విదేశాంగ కార్యదర్శి పేజర్ జనరల్ పద్మబహదూర్ క్షత్రి ఉంటారు.

అవినీతి నిరోధానికి సదాచార సంఘాలు

రాష్ట్రాలకు నందా సూచన

పాటియాలా, మే 3: సమాజంలో నర్వదురాచారాలకు అవినీతిమూలం అని, ఆ అవినీతిని రూపు మాపేందుకు దేశంలో అన్నిరాష్ట్రాలు సదాచార సంఘాలను నెలకొల్పడం అవసరమని కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ నందా నేడు ఇచ్చట సూచించారు.

రాష్ట్ర సోషలిస్టు కార్యవర్గ తొలాకు కాంగ్రెస్ పౌరం సమావేశం నేడు ఇచ్చట శ్రీ నందా అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు ప్రతాప్‌సింగ్ కైరాన్, కె. డి. మలవీయాలుగూడా ఈ సమావేశంలో మాట్లాడారు.

సోషలిస్టు సిద్ధాంతాలలో కాంగ్రెస్ వాదులకు శిక్షణ ఇచ్చేందుకుగాను ఒకవెల వ్యవధి కోర్సులతో శిబిరాలను నడపడం మంచిదని ఈ సభలో శ్రీ కైరాన్ సూచించారు.

శ్రీ మాలవీయా కాశ్మీర్ సమస్యను గూర్చి ప్రస్తావించారు. భారత్‌లో కాశ్మీర్ చేరిక తిరుగులేదని, ఆ విషయాన్ని తిరగతోడటానికి ఇక వీలులేదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ వాదులు విస్తృతాత్మకమైన ఉత్సాహాన్ని పునరుద్ధరించాలని, ప్రభుత్వంలోనేమి, కాంగ్రెస్‌సంస్థలోనేమి ప్రజలకు ఆట్టి పునరుద్ధరణం జరిగినప్పుడే విశ్వాసం కుదిరి వస్తుందని శ్రీ నందా అన్నారు.

అమెరికనులపై వియత్ కాంగ్ గెరిల్లాల ఘాతుకకృత్యాలు

విదేశాంగశాఖ ఉపమంత్రి బుండీ హెచ్చరిక

వాషింగ్టన్, మే 4: దక్షిణ వియత్ నామ్ యుద్ధంలో వియత్ కాంగ్ గెరిల్లాలు అమెరికనులకు భయోత్పాతం కలిగించే చర్యలను తీవ్రతరం చెయ్యవచ్చునని అమెరికా విదేశాంగశాఖలో తూర్పు ఆసియా వ్యవహారాల ఉపమంత్రి శ్రీ విలియమ్‌బుండీ నిన్న తెలియజేశారు.

ఇటీవల సైగాన్ హార్బర్‌లో అమెరికా నౌకను ముంచడంగురించి, నగరంలో పేలుడు సంభవిస్తున్నదనే సంగతి ప్రస్తావించగా శ్రీ బుండీ పైవిధంగా అన్నారు.

మేడే సందర్భంగా కమ్యూనిస్టు గెరిల్లాలు కొంత ఆర్భాటం చెయ్యడం, టీన్‌టీన్ పూస్వాధీనం వార్షికోత్సవం సందర్భంగా మే ఎనిమిదవ తేదీన మరొకటి చెయ్యడం సహజమే కావచ్చునన్నారు. 1954 మే ఎనిమిదవ తేదీన ఆటవీప్రాంతంలోని ఫ్రెంచికోట టీన్‌టీన్‌ను కమ్యూనిస్టులు స్వాధీనం చేసుకొన్న విషయం పాఠకులకు విదితమే.

వియత్‌కాంగ్ గెరిల్లాలు వియత్‌నామ్‌లోని అమెరికనులకు కొత్తమువ్వ తెల్పిపెట్టటమున్నదన్నారు.

డెల్టాప్రాంతంలో దక్షిణ వియత్‌నామ్ ప్రభుత్వదళాలు ఓడిపోతున్నవనే వదంతులు నిజంకావన్నారు: కొంతకాలంగా గెరిల్లాల విజృంభణ సాగినమాట నిజమేకాని ఇప్పుడు దానిని అరికట్టారన్నారు.

ఉత్తర వియత్‌నామ్‌లోని కమ్యూనిస్టు సర్కార్ మార్గాలపై చర్యతీసుకొంటారా? అని ప్రశ్నించగా ఉత్తర వియత్‌నామ్‌కు యుద్ధం ప్రాసిగవిజయ్యనపక్షాన అవసరం లేదని, ఆగ్నేయ ఆసియా రక్షణవ్యవస్థ రాజ్యాలు, ఇతర రాజ్యాలుకూడా దక్షిణ వియత్‌నామ్‌కు మరింత సహాయంచేస్తే బాగుంటుందని శ్రీ బుండీ అన్నారు.

బ్రిటన్‌పై ఉత్తర వియత్‌నాం విమర్శ

హాంగ్‌కాంగ్, మే 4:— దక్షిణ వియత్‌నామ్‌లో అమెరికా, కార్యకలాపాలు జెనీవా ఒప్పందానికి విరుద్ధం కాదని బ్రిటన్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ ఏప్రిల్ 28 వ తేదీన పార్లమెంటులో చేసిన ప్రకటన బాధ్యతారహితమైనదని ఉత్తర వియత్‌నామ్ వార్తాసంస్థ ప్రకటించింది.

దక్షిణ వియత్‌నామ్‌లో జరుగుతున్న యుద్ధం అమెరికా యుద్ధమేనని వ్యాఖ్యానించింది కూడా.

పోలిష్ మేజర్‌పై గెరిల్లాల కాల్పులు

సైగాన్, మే 4: అంతర్జాతీయ యుద్ధ పర్యవేక్షక సంఘం విధుల నిర్వహణలో భాగంగా దక్షిణ ఉత్తర వియత్‌నామ్‌ల మధ్య కల సస్పెన్షన్‌కిలోమీటర్ మండలానికి 20 మైళ్ళ దూరంలో కల ప్రాంతంలో కారులో వెళుతున్న పోలిష్ మేజర్‌పై వియత్‌కాంగ్ కమ్యూనిస్టు గెరిల్లాలు చాటునుంచి నిప్పుకట్టలు విరిపారని. ఆయనకు తలపై గాయం తగిలిందని తెలుస్తున్నది. అది బలమైన గాయం కాదట.

క్యాంగ్‌ట్రీలో అమెరికన్ వైద్యులు చికిత్స జరుపుతున్నారు.

అమెరికనులకు గాయాలు

సైగాన్‌లో దుస్సంఘటన

సైగాన్, మే 3: నిన్న డిక్కడ నిటికో ఒక గ్రనేడు పేలగా ఎనిమిదిమంది అమెరికనులు గాయపడ్డారు. ఇంతకు కొద్దిసేపటిముందే ఒక మైలుదూరంలో అమెరికా నౌకకు ఏ దోపులు చిక్కి పడిపోయారు. కమ్యూనిస్టు వియత్‌కాంగ్ సభ్యులే వనే ఇది అని అనుకొంటున్నారు.

ప్రధానాంశాలపై విభేదాలేమీ లేవు

కేంద్రనాయకులతో చర్చలను గురించి షేక్ అబ్దుల్లా వివరణ

న్యూఢిల్లీ, మే 3: ఏప్రిల్ 29 న తాను ఇక్కడికివచ్చిన లగాయతు కేంద్ర ప్రభుత్వ నాయకులతో జరిపిన చర్చల్లో అనేక విషయాలు వచ్చాయనీ, ప్రధానాంశాలపై తమలో ఏవిధమైన విభేదాలు పొడసూపలేదనీ షేక్ అబ్దుల్లా నేడిక్కడ వెల్లడించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకున్నతరువాత విలేకరులతో మాట్లాడుతూ, తానిక్కడ వివిధ నాయకులతో జరిపిన చర్చలు 'పూర్తి సంతృప్తి' నిచ్చాయని ఆయన చెప్పారు:

ప్రధానమైన విభేదాలు "సమసిపోతున్నాయని, అని ఒకవిలేఖరి ప్రశ్నించగా, 'ప్రధానమైన విభేదా లేవీ నాకు పొడగట్టలేదు. అవి కొంచరిఉహలో ఉండవచ్చు' అని షేక్ సమాధానం చెప్పారు.

విలేఖరి: వార్తాలో ఆచార్య వినోభాజీతో మీరు చర్చించబోతున్న దేమిటి?

షేక్: ఆధ్యాత్మిక వాదం.

ప్రశ్న: మరి రాజాజీతోనో?

జబాబు: ఆచరణ పూర్వకమైన రాజకీయాలు.

ప్రశ్న: ఈ రెంటిని మీ రెట్లా సమన్వయిస్తారు.

జబాబు: ఆధ్యాత్మిక వాదాన్ని ఆచరణపూర్వకమైన రాజకీయాలలో మేళవించి గలిగినప్పుడు యిక దేనిగురించి; బాధపడవలసిన అవసరం ఉండదు.

దేశవ్యాప్తంగా ప్రశాంత వాతావరణాన్ని సృష్టించటంలో తామంతా నిమగ్నులై ఉన్నట్లు యిటీకోత్రశ్నకు షేక్ అబ్దుల్లా సమాధానం చెప్పారు.

రష్ట్రపతితో జరిపిన సమావేశాన్ని గురించి ప్రశ్నించగా ఆయన తండ్రిలాంటి వారనీ ఆయనతో ఎప్పుడూ రాజకీయాలే చర్చించాలని లేదనీ, ఆయనసలహా కాంక్షిస్తానని షేక్ అబ్దుల్లా జబాబిచ్చారు.

తాను 11 సంవత్సరాలు జైల్లో గడపినా తనకు యిక్కడినాయకులకు మధ్య ప్రధానాంశాలపై విభేదాలేవీ లేవన్నారు.

శ్రీ కామరాజ్‌తో తన సమావేశాన్ని ముగ్ధుడినయ్యా ఒక పాతస్నేహితుణ్ణి కలుసుకొని పాత జ్ఞాపకాలనుగురించి మాట్లాడుకున్నామన్నారు.

విదేశీ రాజనీతిజ్ఞుల పట్ల షేక్ ఖిడియం

విదేశీ రాజనీతిజ్ఞులను కలుసుకోటానికి తనకు 'ఖిడియం'గా ఉన్నదని షేక్‌అబ్దుల్లా తెలిపారు. 11 సంవత్సరాంక్రితం అమెరికన్ రాజనీతిజ్ఞుడైన శ్రీ ఆడ్లాయ్ స్టీవెన్సన్‌ను కలుసుకోవటం వల్ల తనకు జైలు ప్రాప్తించిందని చెబుతూ, తన ఖిడియానికి కారణం యిదేనన్నారు.

ఈ సంఘటనను ఆయన యిట్లా వివరించారు. "శ్రీ స్టీవెన్సన్ సమస్యానీనీ, ఆయనకు ఒకిధ్యసత్కారాలు అవీ సవ్యంగా జరపాలనీ భారతప్రభుత్వం నాకు కబురు చేసింది.

ఆయనను తోడ్కొని తేవటానికి, ఉండటానికి ఏర్పాట్లు చేయటానికి మనిషిని పంపాను. ఆ మరుసటి ఉదయం శ్రీ స్టీవెన్సన్ నన్ను చూచేందుకు వచ్చారు. ఆయనతో నేను గోష్ఠి జరుపవలసివచ్చింది. మామూలుగా ఏ అతిథినైనా చూచేపద్ధతి అది. అందులో ఆయన అప్పట్లో అధ్యక్ష అభ్యర్థిగాకూడా ఉన్నారు.

భోజనాలతరువాత ఆయన తిన్నగా నివాసానికి వెళ్లారు. దురదృష్టవశాత్తు వాతావరణం సరిగా లేనందువల్ల విమానం బయలుదేరలేదు. ఆయన విమానాశ్రయంలోనే వేచిఉన్నందువల్ల తిరిగి రావటం మంచిదని లేనాయనకు సూచించాను.

ఆయన మళ్లీ నాయింటికి వచ్చారు. మేము స్వేచ్ఛగా అన్ని విషయాలమీద మాట్లాడుకున్నాము. అప్పుడక్కడ చాలా మంది ఉన్నారు. ఆయన దేశ విధానాలను గురించి శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ ఎంతో విమర్శకు గురియినారు.

ఆయన తిరిగి ఢిల్లీవచ్చినప్పుడు మీలోని కుచ్చితపు భావాలుగల కొందరు యువకులు ఆయనను ఒక ప్రశ్నవేశారు. "మీరు షేక్ అబ్దుల్లాను కలుసుకున్నారా?" అని. దానికి ఆయన అవును ఒకసారికాదు. రెండుసార్లు" తన జవాబిచ్చారు.

దానితో పెద్ద అనుమానం ఒకటి బయలుదేరింది. అంతగొప్పవ్యక్తి నన్ను కలుసుకున్నారు. కాబట్టి ఏదో ఉండాలి. ఆయన ఏదో తెచ్చారనీ వేసు అమెరికన్ ఏజంటువైపోయానని, కమ్యూనిస్టు పార్టీ మిత్రులు యీ అవకాశం తీసుకున్నారు. ఇక పెద్ద ప్రచారం బయలుదేరింది.

కాబట్టి ఏ విదేశీ రాజనీతిజ్ఞుణ్ణైనా కలుసుకునేముందు — ఆయన నా సన్నిహిత మిత్రుడైనా సరే — రెండుసార్లు ఆలోచిస్తాను." అని షేక్ అబ్దుల్లా చెప్పారు.

ఆఫ్రికా రాజ్యాల సమస్యలు

ఓడింగాకు విందులో చెన్ యీ ప్రసంగం

పెకింగ్, మే 4: కెన్యా సోం మంత్రి శ్రీ, వోంగో వోడింగాకు గతరాత్రి చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ విందు చేశారు. ఆ సందర్భంలో ఆయన ఆఫ్రికా రాజ్యాల సమస్యలనుగూర్చి మాట్లాడారు.

మార్షల్ చెన్ యీ ప్రసంగాలను నవ చైనా వార్తాసంస్థ ప్రకటించింది. ఆ ప్రకటన ప్రకారం ఆయన అన్నమాటలు ఈ విధంగా వున్నాయి: "పాత, కొత్త వలసవాదులు తమ ద్వంద్వ పద్ధతి ఉపయోగించి దమననీతి, మోసము, అనుసరిస్తూనే వుంటారు. ఆఫ్రికా ప్రజలు తాము పొందినస్వాతంత్ర్యం, సాధించదలచుకున్న అభివృద్ధి విషయంలో తాత్కాలికమైన కష్టాలను, నష్టాలను ఎదుర్కొంటూనే వుంటారు. అయితే జాతీయ విముక్తి పోరాటంలో చివరకు ఆఫ్రికా ప్రజలకే విజయం లభిస్తుంది."

ఈ సందర్భంలో మార్షల్ చెన్ యీ ద్వితీయ బాండుంగ్ పద్ధతి తాలూకు సన్నాహ సమావేశం సంగతిని గూర్చిగూడ ప్రస్తావించారు. ఆఫ్రికా ప్రజల ఘన విజయాలలో ఇది ఇంకొక విజయం అన్నారు.

శ్రీ వోడింగ చైనాలో 9 రోజులపాటు వుంటారు.

మలేసియాపై పోరాటం

ప్రజల కప్పగిస్తున్నానని సుకర్ణో ప్రకటన

జకర్తా, మే 3: 'మలేసియాను అణగదొక్కే బాధ్యత ఇక మీదే నహించాలి', అని ఇండోనీసియా అధ్యక్షుడు సుకర్ణో నేడు తమ ప్రజలకు చెప్పారు.

మలేసియాతో 'తలపడటం'లో ప్రభుత్వానికి తోడ్పడేందుకు వలంటీరు దళాలను 4 లక్షలమంది ముందు మాట్లాడుతూ శ్రీ సుకర్ణో ఇట్లా అన్నారు. మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహ్మాన్ ఎన్నికలలో గెల్చిన తర్వాత ఈ సమస్యను సంప్రతింపులద్వారా పరిష్కరించటానికి ప్రయత్నిస్తానన్నాను. కాని అందుకు వ్యతిరేకం జరిగింది. తుంకూ, 'ఏంచేస్తావో చెయ్యి' అంటున్నారు. నా ఓర్పు నశించింది. ఈ విషయాన్ని నాకు వదిలిపెట్టండని ఇకమీమ్మల్ని కోరలేను. ఈవనిమీద మీరుకోవలసిందని మాత్రమే నేను చెప్పగలను.

వలంటీర్లకు చేసిన ఉత్తరువును శ్రీ సుకర్ణో ఈ విధంగా చదివారు. ఇండోనీసియా ప్రజలమైన మేము, ఇండోనీసియా విస్తరణకి హానికరమైన మలేసియాలో 'తలపడటం'లో సంప్రతింపులద్వారా సమస్యను పరిష్కరించుకోవటానికి కృషి చేశాము.

మా కృషికి ఫలితం అవసరం, సవాలు అని గ్రహించినమీదట ఇప్పుడు మేము 21 మిలియన్ల వలంటీర్లను ఈ దిగువ కర్తవ్యాన్ని నిర్వర్తించవలసిందిగా ఉత్తరువు చేస్తున్నాము (1) విప్లవ శక్తిని పెంపొందించాలి. (2) మలయా, సింగపూర్, సారవక్, బ్రూనీ, సభా ప్రజలకు మలేసియాను రద్దుచేసి, జాతీయస్వాతంత్ర్యం పొందటంలో తోడ్పడాలి.

ఇది ఇట్లా ఉండగా మలేసియా, ఫిలిప్పీన్స్ ఒకదానికొకటి వర్తక ప్రతినిధులను పంపుకొనటానికి అంగీకరించాయి. మనిలాలోనూ, కౌలాలంపూర్‌లోనూ ఈ ప్రతినిధి కార్యాలయాలు ఈ 8 వ తేదీనుంచీ పని చేస్తాయి.

బస్సు చార్జీల హెచ్చింపుకు నిరసన

ఢిల్లీలో ఆందోళన: పోలీసులతో ఘర్షణ

న్యూఢిల్లీ, మే 3: ఇక్కడ మునిసిపల్ కార్పొరేషన్ అధ్వర్యంగల బస్సు రవాణా సంస్థ చార్జీలు పెరిగినందుకు నిరసనగా జన సంఘం ఆందోళన ప్రారంభించింది.

ఇన్నాళ లిక్‌మార్ బస్సుస్టాపువద్ద 11 మంది కార్యకర్తలు బస్సు మార్గానికి అడ్డంగా దరణా చేశారు. వారికి మద్దతుగా 4 వేలజనం కూడారు.

ఈ గుంపును చెదరగొట్టటానికి పోలీసులు 100 బాష్పవాయువు గొట్టాలను పేల్చారు. ప్రదర్శకులకూ పోలీసులకూ జరిగిన సంఘర్షణలో 8 మంది పోలీసులనూ 19 మందికి గాయాలు తగిలాయి.

గాయపడిన వారిలో కార్పొరేషన్‌లో జనసంఘం వర్గానికి నాయకుడైన విజయకుమార్ మల్‌హోత్రాకూడా వున్నారు. పోలీసులు 47 మందిని అరెస్టుచేశారు.

చండీఘర్, మే 4: శ్రీ జయప్రకాశ్ నారాయణ్ లాంటి 'ఆదర్శవాదులు' భారత వ్యతిరేక లేదా విచ్ఛిన్నకర శక్తులకు ప్రోత్సాహాన్నిచే దురదృష్టకరమైన, అసహాయకరమైన ప్రకటనలు చేయటం విచారకరమని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. సి. ఘటర్జీ పేర్కొన్నారు.

బొకారో నిర్మాణానికి భిలాయ్‌నుంచి ఇంజనీర్లు

రాయపూర్, మే 3: బొకారో ఉక్కుకర్మాగారం నిర్మాణానికి భిలాయ్ కర్మాగారం చాలామంది ఇంజనీర్లను, ముఖ్యంగా నిర్మాణపు ఇంజనీర్లను, సమకూర్చగలదని భిలాయ్ ఉక్కుకర్మాగారం జనరల్ మేనేజరు శ్రీ ఇంద్రజిత్ సింగ్ నిన్న ఇచ్చట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

రష్యావారు బొకారోకు సహాయం చేస్తున్నారు గనుక, ఇట్లా సమకూర్చబడే ఇంజనీర్ల సంఖ్య అధికంగానే ఉండవచ్చునని ఆయన చెప్పారు. "నిర్మాణపు ఇంజనీరింగుకు సంబంధించినంతవరకు బొకారో అవసరాలను అన్నింటిని భిలాయ్ తీర్చగలదు." అన్నారు.

దారుపిష్టం కర్మాగారాలు

సుబ్రహ్మణ్యం హామీ

అల్లాబాదు, మే 3: నైపీ పారిశ్రామిక అధివేశంలో కాగితం కర్మాగారానికి ప్రారంభోత్సవంచేస్తూ, చిన్న తరహా కాగితం మిల్లులు పీదారుష్టం కర్మాగారాలను నెలకొల్పుకొనడానికి ముందుకు వచ్చేపక్షంలో ప్రభుత్వము ఆ మిల్లులకు, అందునిమిత్తంలగు సహాయాన్ని సమకూర్చగలదని కేంద్ర భారీ ఇంజనీరింగు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు వికదం చేశారు.

ప్రభుత్వం ఒక దారుపిష్టం కర్మాగారాన్ని నెలకొల్పాలన్న సూచనను పురస్కరించుకొని మాట్లాడుతూ ఆయన ఈ మాట అన్నారు.

లఘుపరిశ్రమలు సహకార పద్ధతులమీద నడిస్తే బాగుంటుందని ఆయన సూచించారు.

మైఖేల్ జాన్ వాదం

భూకుండ, మే 3: భారత జాతీయ గని కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ మైఖేల్ జాన్ ఇచ్చట జరిగిన ఈ సమావేశ తాలూకు 9 వ వార్షిక మహాసభలో మాట్లాడుతూ, బొగ్గు గనులను ఇంకా ఇతర గనులను ఎంత త్వరలో జాతీయంచేస్తే, అందరికీ అంత త్వరలో అంత మంచి జరుగుతుందని ఒక వాదాన్ని ప్రదర్శించారు.

శాసనం ప్రకారం గనులలో సంరక్షణ మొదలుగా జరుగవలసిఉన్న పనులను జరపని గనులను, కార్మికులకు తగిన వేతనాలు ఇవ్వకుండా ఉంటున్న గనుల ప్రభుత్వం వశపరచుకోవాలని గూడా ఆయన సూచించారు.

స్వతంత్రపార్టీ నాయకుని హెచ్చరిక

జమ్మూ, మే 4: భారత్‌తో కాశ్మీర్‌చేరిక వ్యాయశాస్త్రరీత్యా, రాజ్యాంగరీత్యా తిరుగులేనిదనీ, దానిని తిరగదోడటంగానీ పరిష్కరించాలని గందరగోళపరచటానికి యత్నిస్తే, దేశంలో విచ్ఛిన్నకరశక్తులు విజృంభిస్తాయనీ స్వతంత్రపార్టీ నాయకుడు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ పి. కె. దేవ్ హెచ్చరించారు.

బుకింగులు
రు. 20,000 వరకు
* న్యాయమైన షరతులు
* సులభమైన వాయిదాలు
—వివరములకు—
Mutual Finance Corporation
Civil Lines
Gurgaon (near DELHI)

డాక్టర్ వృత్తి చేయండి!
విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.
INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

దేవీదయాల్ కేబిల్స్
భద్రతకు మన్నికకు పూర్తి రక్షణ కలిగినవి
అధికమైన మేలిమి నిగ్రహణ — దేవీదయాల్ P. V. C. మరియు రబ్బరు ఇన్సులేటెడ్ కేబిల్స్ సాంకేతిక నైపుణ్య రహస్యము. ప్రతి ఒక్క కేబిల్ కూడా అమ్మకానికి పంపే ముందు డ్రేక్‌టెస్ట్ వోల్టేజికైన పరీక్ష కావింపబడును.
దేవీదయాల్ కేబిల్ అంటే అత్యుత్తమమైనది

తయారుచేయువారు:
దేవీదయాల్ కేబిల్స్ ఇండస్ట్రీస్ (ప్రైవేట్) లిమిటెడ్, బొంబాయి
హెడ్ ఇండియాకు అమ్మకపు ఏజెంట్లు:
ది క్రాంపటన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్
హెడ్ ఆఫీసు: పెకంట్‌టైన్ ఎవెన్యూ, మద్రాసు-1
బ్రాంచీలు: కోయంబత్తూరు . మధురై . సికింద్రాబాద్ - విజయవాడ
CE/DC-2175

టూరిస్టు హోటళ్లనిర్వహణలో స్వచ్ఛందసంస్థలకుప్రోత్సాహం

ఆంధ్ర మహిళాసభ 'టూరిస్ట్ హాస్టల్' విందులో డైరెక్టర్ జనరల్ చిబ్ హామీ

మదరాసు, మే 4: మదరాసు లాంటి మహానగరంలో ఆహ్లాదకరమైన పరిసరాల మధ్య రమణీయమైన భవనంలో టాయిలెట్-స్నానవసతిగది చేరిపున్న గది పదిరూపాయలకు (సుమారు 2½ డాలర్లు) అత్యంతావసరం ప్రపంచంలోనే అపూర్వమని వినోద టూరిస్టు వ్యవహారాలశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎన్. చిబ్, రాత్రి అడయార్‌లోని ఆంధ్ర మహిళాసభా టూరిస్ట్ హాస్టల్‌వద్ద తమ గౌరవార్థం ఏర్పాటుచేయబడిన విందులో ప్రసంగిస్తూ వెల్లడించారు.

లాభార్జన దృష్టిలేకుండా సేవా కార్యకలాపాలు కొనసాగిస్తున్న ఆంధ్ర మహిళాసభ వై. ఎం. సి. ఏ. లాంటి స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించటమే తమ శాఖ ఆశయం శ్రీ చిబ్ పేర్కొన్నారు. ఈ విధమైన కార్యకలాపాలకు పూనికలో పనిచేయటం ముఖ్యంగానీ ధనం అంత ప్రధానం కాదన్నారు.

చక్కని ఆతిథ్య సత్కారము ఆకర్షణీయమైన అమరిక పొయాగ్రి పర్నిషింగ్స్—ఉన్నప్పుడు అవుగూడమైన సుఖభోగాల ఆవశ్యకత ఏర్పడదన్నారు.

ఈ సందర్భములో ఆంధ్ర మహిళాసభ వివిధ రంగాల్లోను కొనసాగిస్తున్న సేవా కార్య కలాపాలను శ్రీ చిబ్ ప్రశంసించారు. 'సభా' వ్యవస్థాపకురాలైన శ్రీమతి దుర్గాబాయ్ కార్యదీక్షకు, దక్షతకు ఆయనకోహార్దు అర్పించారు.

దేశంలో విదేశయాత్రలను పెంపొందించేందుకు భారతప్రభుత్వం తీసుకంటున్న చర్యలను వివరిస్తూ రాబోయే 60 దశాబ్దాల్లో ప్రపంచం కొనసాగించ బడుతున్నదన్నారు.

ప్రముఖ సాంఘిక కార్యకర్త శ్రీమతి మేరీక్లబ్ వాలజాదేవ్, ప్రారంభంలో శ్రీ చిబ్‌కు, తదితర అతిథులకు స్వాగతంచెప్పారు.

ఆంధ్ర మహిళాసభ టూరిస్ట్ హాస్టల్ సలహా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి సరోజిని వరదప్పన్ వందన సమర్పణచేస్తూ ఆంధ్ర మహిళాసభ నగరంలో కొనసాగిస్తున్న సాంఘిక సేవా కార్యకలాపాలను వివరించారు. ఆంధ్ర మహిళాసభలాంటి స్వచ్ఛందసంస్థ టూరిస్ట్ హాస్టల్‌ను నిర్వహించటం దేశంలో యిదే

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ నిజ॥ వై॥ బ॥ అష్టమి 1964 సం॥ మే 5 మంగళవారం
సం॥ అష్టమి సా॥ 4-15 శ్రవణం
సా॥ 8-7; వర్జ్యం సా॥ 12-19 ల 2 0 క్ష॥
బ॥ నవమి మే 6 బుధవారం
బ॥ నవమి సా॥ 4 29; ధనిష్ఠ
సా॥ 9 15; వర్జ్యం సా॥ 4-32 ల 6-9 క్ష॥.

ఆంధ్రపత్రిక

ఒరులేయవు మొనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నుపకారంబు సేయుటయే
పరమధర్మమని పలికెనీ.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ నిజ॥ వై॥ బ॥ అష్టమి
మంగళవారం

ఆహార విధానం

ఆహారధాన్యాల ధరలు అటు వైతులకు, ఇటు వినిమయదారులకు న్యాయంగా ఉండేట్లు ప్రభుత్వం ఒక విధానాన్ని అమలుజరిపి తీరుతుందని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ మొన్న అఖిల భారత ధాన్యం వర్తకుల ఫెడరేషన్ ఆరవ మహాసభను ప్రారంభిస్తూ ఒక ప్రకటన చేశారు. ఆహారధాన్యాల ధరల విషయంలో ప్రభుత్వాలత్యమేమిటో స్థూలంగా అందరికీ తెలుసు. ఆహారమంత్రి సర్దరణ్‌సింగ్ ఇలాంటి ప్రకటన చేయడం కూడా ఇది కొత్త కాదు. అయితే ప్రభుత్వాలత్యం ఇంతమటుకు అమలులోకి రాలేదంటే, అసలు ఒక విధానం దాన్ని అమలు జరిపించేందుకు ఒక పథకం కూడా లేకపోవడం కారణమని అనుకోవలసివస్తుంది.

ఆహారధాన్యాల ధరల విషయంలో ఏవో కొన్ని చర్యలుతీసుకున్నారు కాని వాటివల్ల ఆశించిన ఫలితం కన్పించలేదు; రైతులకు న్యాయం కలిగించాలన్న ఉద్దేశ్యంతో ఈమధ్య ధాన్యం ధర కొద్దిగా పెంచారు కాని ఈ పెంచిన ధరకూడా రైతుకు ఏ మాత్రం గిట్టుబాటయ్యే సన్నాహాలేవీ లేవు; ఇందువల్ల రైతుకు కలిగిన ప్రయోజనం శూన్యం. అలాగే వినిమయదారులను దృష్టిలో పెట్టుకుని ధరలు తగ్గించేందుకు ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నది. కాని వాటివల్ల ఫలితమేమీ కనిపించలేదు. పైగా ఎద్దడి ఏర్పడి ధరలు పెరిగిన ప్రాంతాలకు ఉదారించడానికని బియ్యం సేకరించి నిల్వచేయడానికి మిగులు రాష్ట్రాలలో లెవీ పద్ధతి ప్రవేశపెట్టడంవల్ల, మిగులు రాష్ట్రాలలో కూడా కృత్రిమమైన తరుగు ఏర్పడింది; పోనీ ఈ సేకరించిన బియ్యం తరుగు ప్రాంతాలలో గుప్పించి ధరలు తగ్గించారా? అంటే అదీ లేదు. ఈ మధ్య లైసెన్సింగ్ ఉపసంహరణ ప్రవేశపెట్టి టోకు వ్యాపారుల లాభాలకు పరిమితి నిర్ణయించి, తద్వారా ధరలు అదుపు చేయాలని ప్రభుత్వం పూనుకున్నది కాని దీనివల్ల ఏ మాత్రం ఫలితం ఉంటుందో, చిల్లర అమ్మకం స్థాయిలో ధరలు తగ్గడానికి దీని ఎలా ఉపకరిస్తుందో అర్థం కాదు.

ప్రభుత్వం ఇంతమటుకు తీసుకున్న చర్యలేవీ ఫలించక ధరలు మరింత పెరిగిపోవడానికి నష్టపాలే కారణమని తెలికగా చెప్పడానికవకాశం. పైకులనుండి కొంత వినిమయదారులకు సరఫరా చేసేది వర్తకులేగాబట్టి ఆ సందర్భాలలో వారికి పడిపోవడం సహజం. అయితే ఏదోకొందరు అపసీతి పరులున్నప్పటికీ మొత్తం వ్యాపార వర్గమంతా సంఘవిద్రోహులుగా తయారై ధరలు పెంచుతున్నారని అనుకోడం పొరపాటు. ఆహారధాన్యాల ధరలకు సంబంధించినంతవరకూ, వ్యాపార వర్గంలో కొందరి అక్రమ ప్రవర్తనతోపాటు, కొన్ని ప్రధాన విషయాలు కూడా లెక్కలోకి తీసుకోవలసి ఉంది. మొదటిది: జనాభాకు తగినంత ఆహారం ఉత్పత్తి కాకపోగా, గత రెండేళ్లలోనూ ఉత్పత్తి బాగా పడిపోవడం. ఈ ఏడేదో బియ్యం ఎక్కువగా పండాయని చెబుతున్నారు. నీరిచ్చే అంకె నికరమైనదే ననుకున్నా ఈ పంట మార్కెట్ లోకి రావడానికి వ్యవధి పడుతుంది; ఇక గోధుమ విషయంలో పంట పెరగక పోగా తరుగుదల అధికమైంది. రెండు ఒకమండలాన్నించి ఒకమండలానికి కొన్ని పందర్భాలలో ఒక మండలంలోనే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి రవాణా కాకుండా నిర్బంధాలు విధించడం. ధరలు పెరగకుండా చేయాలన్నదే ఈ నిర్బంధాల ఉద్దేశ్యం కావచ్చుకాని ఉదాహరణకు ఆంధ్రనుంచి ముడి బియ్యం రవాణా ఆపినా, ఆంధ్రలో ధరలు తగ్గకపోగా పెరిగాయి. మూడు: ఆహారధాన్యాల హామీపై బ్యాంకులు విరివిగా ఇస్తున్న అప్పులుకూడా ధరల పెరుగుదలకు ఒక కారణం.

వీటిని గురించి సమగ్రంగా ఆలోచించకుండా నిండ పూర్తిగా వర్తకులపైన మిల్లర్లపైన వేసేసి బియ్యం మిల్లులు ధాన్యం వ్యాపారం జాతీయం చేస్తామని బెదిరించిగాని లేదా కంట్రోలు, రేషనింగ్ పెట్టాల్సివస్తుందని అని గాని ప్రయోజనం లేదు. దేశంలో 40 వేల మిల్లులను జాతీయం చేయడం లక్షలకొలదీ ధాన్య వ్యాపారం చేస్తున్న వారిని తొలగించి, ఆ వ్యాపారాన్ని ప్రభుత్వంజయప్రదంగా నిర్వహించడం అసాధ్యమన్న సంగతి అందరికీ తెలుసు; అలాగే కంట్రోలు, రేషనింగ్ పెడితే ఉన్నసరుకు కూడా మాయమై పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారవుతుంది. కాగా ఇప్పటి సంక్షిణీ వ్యవస్థను భిన్నాభిన్నం చేయకుండా ధరలను అదుపు చేయడమే ఉత్తమ మార్గం. సహకార సంఘాలకిచ్చే సహాయంలో నాలుగోవంతు ఇచ్చినా వర్తకులు సహకరించగలమని అంటున్నారు. రెండవది ఆహారధాన్యాల ఉత్పత్తి పెంచడానికి ఇతోధికంగా శ్రద్ధ వహించడం, ఈలోగా దిగుమతులద్వారా కొరత సాధ్యమైనంతగా తగ్గించడం అవసరం.

ఈ అన్నింటికి ఒక విధానం, ఆహారధాన్యాల అమలుజరిపేందుకు ఒక సమగ్ర పథకముఖ్యం. ఇవేవీ లేకుండా ఆహారధాన్యాల ధరలుగురించి ఏదో చేస్తామని ఎన్న ఢంకోపన్యాసాలు లిచ్చినా పరిస్థితి మెరుగవదు; ప్రభుత్వం కృషివల్ల ప్రజల నమ్మకం పెరగదు.

బసూటో లాండ్‌కు స్వాతంత్ర్యం!

లండన్, మే 4: వచ్చే సంవత్సరంలోగా బసూటోలాండ్‌కు స్వాతంత్ర్యం లభించవచ్చు.

అక్కడ జరుగుతున్న బసూటోలాండ్ రాజ్యాంగసంస్కరణల సమావేశంలో ఈ విషయంపై అంగీకారం కుదిరినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

బసూటోలాండ్ ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతులను అనుసరించి స్వాతంత్ర్యం కావాలికోరితే, 1965 లో ఆ ప్రాంతానికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి బ్రిటన్ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

కృష్ణాజిల్లా పరిషత్తు

మద్రాసు స్థానిక పరిపాలనా చట్టం అమలులోకి వచ్చిన అనంతరం కృష్ణా జిల్లా బోర్డు 1920లో నెలకొల్పబడింది. వ్యాయశాస్త్రకోవిదులు విఖ్యాత రాజకీయవేత్త శ్రీ దివాన్ బహదూర్ మోచర్ల రామచంద్రరావు పంతులు గారు అధ్యక్షులుగా ప్రభుత్వమునే నామినేట్ చేయబడి 26.3.1921 నుంచి 25.4.21 వరకు జిల్లాబోర్డు పరిపాలనను కడు శ్లాఘనీయముగా నిర్వహించిరి. శ్రీరామచంద్రరావు గారు విదేశ పర్యటనకేగినకారణమున శ్రీరిక్కాని బాలాజీరావు నాయుడుగారు 31.5.21 మొదలు 30-3-64 వరకు అధ్యక్షపదవిని నిర్వహించిరి. తదనంతరం అనాటికి ఎపార్శ్వులు లుగానున్న శ్రీ కావూరు కోదండరామయ్యగారు 31.3.24 ము. 5.5.24వరకు తాత్కాలిక అధ్యక్షులుగా పనిచేసిరి. అంతవరకు అధ్యక్షులను సభ్యులను ప్రభుత్వమువారే నియమించుచుండిరి. ప్రథమముగా తాలూకాబోర్డు సభ్యులనుం జిల్లాబోర్డు సభ్యులుగా యెన్నుకొనుట ప్రారంభమైనది. ఆ ఎన్నికలలో ప్రప్రథమముగా ముగ్గురు పోటీచేసిరి. 1. శ్రీరాజా వెంకటరామాయప్పారావు, మీర్జాపురం జమీందారుగారు. 2. రావుబహదూరు కోవెలమూడి గోపాలకృష్ణయ్యగారు ఎం.ఎల్.సి. 3 బడేటి వెంకట్రామయ్య నాయుడుగారు (పిఠాపుర గోదావరిజిల్లా ప్రసిడెంటు చేసిరి) ఆ పోటీలో శ్రీ బడేటి వారు తక్కినంపబడగా మిగిలిన యిరువురకు పోటీలో సమానమైన వోటులు వచ్చినందున లాటరీ జరగింపబడి పరకు లాటరీలో శ్రీ మీర్జాపురం జమీందారుగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. వారు 5.5.24 మొదలు 2.5.27 వరకు జిల్లాబోర్డును పరిపాలించిరి. పిఠాపురంలో కీసరపదిపైవంతెన నిర్మాణము జరిగెను. తర్వాత కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలుగా విభజింపబడినవి. కృష్ణా జిల్లాబోర్డు సభ్యులను ప్రభుత్వవారు నామినేట్ చేసిరి. ప్రెసిడెంటు పదవికి ఏకగ్రీవముగా డా॥ వాడ్ర రామచంద్రరావుగారు కాంగ్రెసుపార్టీ తరపున ఎన్నుకోబడిరి. వారు 21.5.27 మొ॥ 29.3.28 వరకు జిల్లాబోర్డు పరిపాలనను ప్రజాసరంజకముగా కొనసాగించిరి. తర్వాత జిల్లాబోర్డు పరిపాలన స్పెషల్ ఆఫీసరు క్రింద 14.6.29 వరకు నుండెను. తర్వాత ఎన్నికలలో శ్రీ మీర్జాపురం జమీందారుగారు జిల్లాబోర్డు అధ్యక్షులుగా ఎన్నికైరి. వారు 15.6.29 మొ॥ 1933 వరకు జిల్లాబోర్డు అధ్యక్షపదవిని అలంకరించిరి. అతవరకు జిల్లాబోర్డు సభ్యులను తాలూకాబోర్డుల నుండి ఎన్నుకొనుచుండిరి. అనంతరం జిల్లాబోర్డు సభ్యులను ప్రజలనుండి నేరుగా ఎన్నుకొనుట జరిగెను. చరిత్రాత్మకమైన ఆ ఎన్నికలలో శ్రీ ఎస్.ఎల్.ఎల్. వై॥ శివరామప్రసాద్‌బహదూర్, చల్లపల్లి జమీందారుగారు జిల్లాబోర్డు అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. వారు 28.11.36 వరకు జిల్లాబోర్డు పరిపాలనను కడు నమర్థతతో నిర్వహించిరి. శ్రీ రాజాగారి కృషి ఫలితముగా కృష్ణానదిపై పురిగడ్డవద్ద వెడ్డెక్కు, రోడ్డు నిర్మింపబడినది. తత్ఫలితముగా దివిసీమ సస్యశ్యామలమై సర్వతోముఖాభివృద్ధిని గాంచ గలదను. తరువాత కృష్ణా జిల్లాబోర్డు నుచిలీపట్నం, విజయవాడ కేంద్రముగలో రెండు జిల్లాబోర్డు ఏర్పడినవి. తూర్పు కృష్ణా జిల్లాబోర్డుకు శ్రీ చల్లపల్లి రాజాగారున్నూ పశ్చిమ కృష్ణా జిల్లాబోర్డుకు శ్రీ మీర్జాపురం జమీందారున్నూ 22.12.36 నుంచి 30.10.39 వరకు పరిపాలన చేసిరి. తర్వాత రెండు బోర్డులు ఒకే బోర్డుగా విలీనము: రాబడెను. మరల ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ తరపున శ్రీ కోనవల్లి లక్ష్మయ్యనాయుడుగారు ప్రెసిడెంటుగా ఎన్నుకోబడిరి. వారు 29.2.40 నుంచి 8.2.41 వరకు పరిపాలన చేసిరి. రాజీనామాతరువులవల్ల బోర్డు రద్దుకాబడి స్పెషల్ ఆఫీసరు పరిపాలన క్రింద 9.2.41 నుండి 11.6.41 వరకు నుండెను. ప్రభుత్వము వారిచే శ్రీ మహమ్మద్ హుమయూన్ రిక్వైర్డు కలెక్టరుగారు అధ్యక్షులుగా నామినేట్ చేయబడిరి. మరల బోర్డు 1949 వరకు స్పెషల్ ఆఫీసరు పరిపాలనలో నుండెను.

శ్రీ కారాని వెంకటరత్నంగారు జిల్లాబోర్డు నకు కాంగ్రెసుపార్టీ తరపున అధ్యక్షులుగా 24.10.49 నుంచి 30.6.53 వరకు పరిపాలన చేసిరి. వారికాలంలో జిల్లాలోవిద్యాభివృద్ధి జరిగినది. తరువాత జిల్లాబోర్డు 1.7.53 నుండి 30.11.59 వరకు స్పెషల్ ఆఫీసరు పరిపాలన క్రింద నుండెను.

జిల్లాపరిషత్ అవతరణ

అధికార వికేంద్రీకరణ ఫలితముగా డా. శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వమున ప్రజాస్వామముగా మన రాష్ట్రములో జిల్లా పరిషత్తులు సమితులు నెలకొల్పబడి దేశమునకు మార్గదర్శకమయ్యెను. కృష్ణా జిల్లా పరిషత్తు 1—12—59 నుండి అమలులోనికి వచ్చెను. అధ్యక్ష పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ ఎస్. ఎల్. వై॥ శివరామప్రసాద్‌గారు పోటీ చేసినారు. శ్రీ కారాని వెంకటరత్నంగారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినారు. పదవు పోటీలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చల్లపల్లిరాజాగారు జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నుకోబడిరి. వైస్ చైర్మన్‌గా స్వతంత్ర అభ్యర్థిగా మండల వెంకటస్వామి నాయుడుగారి ఎన్నుకోబడిరి. శ్రీ శివరామప్రసాద్‌గారు 1—12—59 నుండి 30—3—62 వరకు ప్రజాసరంజకముగా పరిపాలన చేసిరి. శ్రీ వెంకటస్వామినాయుడు గారు సమితి ప్రెసిడెంటు పదవి కోల్పోయినందున పరిషత్ సభ్యత్వమును కోల్పోయిరి. అందుమూలముగా వైస్ చైర్మన్ పదవి ఖాళీ ఏర్పడెను. ఆస్థానమునో శ్రీ ఎస్. వి. ఎల్. బి. సరసింహారావుగారు వైస్ చైర్మన్‌గా ఎన్నుకోబడిరి. శ్రీ శివరామప్రసాద్‌గారు తిరిగి ఎం. ఎల్. సి గా ఎన్నుకోబడినందున జిల్లా పరిషత్ అధ్యక్ష పదవికి ఎన్నిక జరుగవలసి వచ్చెను. ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ తరపున నేను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడితిని.

నా జిల్లా పరిషత్తులో కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. ఎల్. రావుగారు పాటి చేసినారు. శ్రీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొట్టి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారు, రాష్ట్ర ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ ఎన్. ఎల్. వై॥ శివరామప్రసాద్‌గారు రాష్ట్ర మద్యపాన నిషేధ శాఖామాత్యులు శ్రీ ఎం. ఎల్. అప్పారావు గారు, ఆంధ్రపత్రికా సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారు, ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు, రాష్ట్ర శాసనసభా ప్రతిపక్ష నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు సభ్యులుగా నుండుట గర్వకారణము.

పరిషత్ కార్యక్రమములో సభ్యులందరు కడు సుహృద్భావంతో సెలగుచు ప్రతి విషయమును సుదీర్ఘముగా చర్చించి అత్యంత సందర్భములలోనే నిశ్చయ మగుచు వచ్చుట నా జిల్లా పరిషత్ ప్రత్యేకత ఇందుకు సభ్యులందరు అభినందనీయులు.

శ్రీ జిల్లా కలెక్టరుగారు, జిలా అధికారులు, జిల్లా పరిషత్ కార్యదర్శి తదితర సిబ్బంది సహకరించిన కారణముచేత, ఎన్నో ప్రజోపయోగకరమైన పనులు ఈ జిల్లా పరిషత్ చేయగలిగినది.

గత రెండేండ్లలోను రు. 13,00,000 ఖర్చుతో 36 మైళ్ల కంకరరోడ్లు, 16 మైళ్ల మట్టిరోడ్లు నిర్మాణము చేయుటకు రు. 15,00,000 ల వ్యయముతో సుగుణ ఫ్యాక్టరీ పరిధిలో సున్న రోడ్లు అభివృద్ధి చేయుట, రు. 8,00,000 లు సిమెంటు విలువతో 8 వంతెనల నిర్మాణము చేయుట, రు. 3,00,000 ల వ్యయముతో 22 షాపులు, 2 గెస్టు హౌస్‌లు సిబ్బంది నివాస గృహములు మొదలగు కట్టడములు నిర్మాణము చేయుట. 3,00,000 ల వ్యయముతో 260 బావులు నిర్మాణము చేయుట, 20 గ్రామములలో మంచినీటి రక్షణ పథకములు ఏర్పాటుచేసి జపానుముగా మంచినీటి సరఫరా పథకములు అమలుపరచుట రు. 4,00,000 ల వ్యయముతో 14 ఉన్నత పాఠశాల భవనములు నిర్మించుట మరియు ఎన్నో ప్రాథమిక పాఠశాలా భవనములు నిర్మాణముచేసి జపానుముగ విద్యాభివృద్ధి చేయుట ఇంకను ఎన్నో ప్రజోపయోగ కరమైన పనులు చేయుటలో సభ్యులు ప్రజలు నా కెంతో సహకరించినందులకు నా ధన్యవాదములు. పనిని సౌకర్యము: లన్నిటిని కలిగిన పరిషత్ సభాభవనము: నిర్మింపబడినది. ఆ సభా భవనమును అందుల ప్రీయతమ నాయకులు డా. శ్రీ నీలం సంజీవరెడ్డిగారిచే నేడు ప్రారంభోత్సవము: జరుపబడుచున్నది.

పరిషత్ అధ్యక్షులు స్థిరమైన సంఘ అధ్యక్షులైనందే అధికార వికేంద్రీకరణము సంపూర్ణ మైనట్లు.

స్థానిక పరిపాలనకు అంకురార్పణము చేసిన శిల్పులు ధురంధరులకు పరిపాలన సక్రమముగా సాగించిన విజ్ఞాన సంపన్నులకు చక్కని మూర్తమ: నేర్పరచి మాకు ఆదర్శ ప్రాయులైన మహనీయ: అందరకు వందనములు. వారు చూపిన తెలుగుబాటలో పయనించి జిల్లా పురోభివృద్ధికి పాటుపడి ప్రజలకు సేవచేయుశక్తి పోర్చు నేర్పు మా సభ్యులకు భగవాను డనుగ్రహించుగాక. పూజ్య బాపూజీ భారతజాతి పితృ, కలలుకన్న రామరాజ్యము అచిరకాలమున అవతరించుగాక. ప్రజలు సుఖింతురుగాక!

ఆంధ్రప్రదేశ్ కొత్త గవర్నర్:

శ్రీ తానుపిళ్లై

శ్రీ పట్టంతానుపిళ్లై 1885 లో అంద మైన కొబ్బరితోటలకు ఆలవాలమైన కేరళలో జన్మించారు. ఆయన ఆ రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ఈ అపురూపగౌరవము ఆయన కొక్కడికే దక్కింది.

శ్రీ తానుపిళ్లైను ఆయనను భాగా ఎరిగిన వారంతా "పట్టం" అంటూ ఆ రాష్ట్రంలో పిలవడంతో ఆయన చలామణీకాలేదు వుంది. త్రివేంద్రంలోని మహారాజ వారి కళాశాలలో అయన పట్టభద్రులై వారు. తరువాత అప్పటి తిరువాంకూర్ సంస్థానములో వ్యవసాయ శాఖలో ఉద్యోగములో ప్రవేశించి కొన్ని నెలలు మాత్రమే ఆ ఉద్యోగము చేసి తరువాత ఆ బాదరబందీ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి ఆధ్యాత్మిక వృత్తిలో పడిపోయారు. ఆవృత్తిలో కొంతకాలమువుండి తరువాత దానిని వదిలిపెట్టి త్రివేంద్రం లా కాలేజిలో చేరారు. 1914లో డిగ్రీ తీసుకున్నారు. ప్రాక్టీసు మొదలుపెట్టారు. స్వతః శక్తిమంతులవడమువేత దానికి తోడు కష్టపడి పనిచేసే అలవాటువున్నందువల్ల అనతికాలంలోనే శ్రీ పట్టం మంచి అర్జన, ఎక్కువమంది క్లయింట్లు మంచి ప్రాక్టీసు గల న్యాయవాదిగా పైకి వచ్చారు.

ఇతనికి 1920లు వచ్చాయి. దేశములో నలుదిక్కులనుండి లాయర్ సంఘరిని రాజకీయాలు అనే సుందరి తనవైపు మరు ఆకర్షించుకున్నది. దేశములో జాతీయవాదము వెల్లువెత్తి ప్రవహించింది. స్వాతంత్ర్యముకోసము అయిన పోరాటము మారాకు పాత్రుకుంది. ఆ పోరాటములో పట్టంలాగా చేరారు. డబ్బును తెచ్చి పెట్టే ప్రాక్టీసును వదిలిపెట్టారు. రాజకీయాలు చేపట్టారు. అట్లా, ఇట్లా గాదు గట్టిగా చేబట్టారు.

1927 లో త్రివేంద్రము నియోజక వర్గమునుంచి శాసనసభకు ఎన్నికైనారు. కాలం గడుస్తున్నకొద్దీ, సంవత్సరాలు నడుస్తున్నకొద్దీ, ఆ నియోజకవర్గములో ఆయన పాదుకొని పోయారు. ఇట్లా 30 సంవత్సరాలు ఆయనకు జరిగింది. కాని ఒక్క సంవత్సరముమాత్రము ప్రభుత్వము ఆయనను ఎన్నికలకు అనర్హుడుగా ప్రకటించింది. అది తప్ప ఆయనకు పరాజయం అంటూ లేదు. అందుచేతనే అంతా అయనను 30 ఏళ్ల నిలకడగల పార్లమెంటేరియన్ అంటారు.

స్వతంత్రపోరాటముముమ్మరము గావిస్తున్న రోజుల్లో తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెస్ వ్యవహారాలకు శ్రీ పట్టం పెత్తందారుగా వుండేవారు. అనేకసార్లు జైలుకు వెళ్లారు. 1948 మార్చిలో తిరువాన్కూరు, సంస్థానములో (పట్టాభిషేకము ఏర్పడినప్పుడు పట్టం ముఖ్యమంత్రి అయ్యారు తరువాత ఏడుసంవత్సరాలు ఎంజీవామా ఇచ్చారు. కాంగ్రెసు పక్షానికి అధ్యక్షులుగా కూడా అప్పుడున్నారు. కారణాలు అందరికీ తెలిసినవే తిరువాన్కూరులో (ప్రజాసోషలిస్టు పార్టీగా మారి డెమోక్రాటిక్ సోషలిస్టు వ్యవస్థ మనుగడ కోసం పోరాటం చేశారు. 1954 లో భారతదేశములో ప్రథమ ప్రజాసోషలిస్టు పార్టీ మంత్రిత్వములో రెండవ కేరళ ముఖ్యమంత్రిగా అయ్యారు. కుడివైపుగా అయిన మితవాద రాజకీయవాదులలో చరిత్రను సృష్టించారు. 1955 ఫిబ్రవరికు ధారిమం తిత్వము అధికారములో వుండి.

అధ్యక్షుని పాలన

'50' సంవత్సరాలలో కేరళలో రాజకీయ రంగంలో అనేకమార్పులు జరిగాయి. భారత దేశంలో పరిపూర్ణమైన సహకార్యానికి మంత్రి వర్గములకూడా రుచిమాలింది కేరళరాష్ట్రం. నంబూద్రిపాద్ మంత్రివర్గం యొక్క రాజకీయప్రభావం చలాదూరము వెళ్లినందున 1959 జూలై 31 న రాష్ట్రపతి పాలన అమలు జరుపవలసివచ్చింది. రాష్ట్రంలోని రాజకీయపక్షాలకు ఇది ఒక సవాలుగా పరిణమించింది. (ప్రజాస్వామ్యమును పురస్కరించి కేరళలో సుస్థిరమైన మంత్రివర్గమును ఏర్పాటు చేయుటానికి పట్టం శక్తివంచన లేకుండా కృషిచేశారు. (ప్రజాసేవా తత్పరతతో వారుచేసిన కృషి ఫలించింది. 'పట్టం' 1960 ఫిబ్రవరి 22 న కాంగ్రెసు—(ప్రజా సోషలిస్టు పార్టీల మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలిగారు 205 రోజుల రాష్ట్రపతి పరిపాలన ఆవిధంగా అంతమైంది. మంత్రివర్గములోకాంగ్రెసువారుల 8 మంది, (ప్రజాసోషలిస్టులు ముగురు వుండేవారు. అయినా ఆందరు పట్టం నాయకత్వాన్ని శిరసావహించారు. ఒకే ప్రతిపక్షాల్లోగూడ వారికిగల ఆదరాభిమానాలకు నిదర్శనము.

కమ్యూనిస్టుపాలన అనంతరము ఏర్పడిన మిశ్రమ మంత్రివర్గములో రాష్ట్రంలోని వివిధ కులాలకు శ్రీ పట్టం ప్రాతినిధ్యము కల్పించారు. 4 గురు నాయర్లు ఒకరు క్రిస్టియనులు, ఇద్దరు ఎజ్వాలు, ఒక ముస్లిము ఒక బ్రాహ్మణుడు, ఒక హరిజన్ వున్నారు. విశాల ప్రాతిపదికను ఇల్లా మంత్రివర్గమును ఏర్పాటుచేసిన ఫలితముగా (ప్రజలలో పట్టంకు కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడించాయి.

శ్రీ పట్టం పాలనం రెండు సంవత్సరాలు గడచాయి. తత్ఫలితముగా కేరళలో స్థిరత్వము ఏర్పడింది.

మద్రాస్-కేరళలమధ్య ఆంతర రాష్ట్ర-పరాంబికులము, పాలియార్-నదీజలాల వివాదము పరిష్కారమైంది. ఈ సమాధానము ఫలితముగా ఈ నదులపై (ప్రాజక్టుల నిర్మాణమునకు నీరు ఏర్పడింది. 1960 జూలై 4 న నూర్ఖాదిపాల్ మంత్రివర్గాయోక్కి

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

No. E/S&T/Rect/Kur/1—64

ఆగ్నేయ రైల్వేమిది కుర్దారోడ్ డివిజన్‌లో క్రింద తెలిపిన పుద్యోగములకు దరఖాస్తు చేయదలచిన అభ్యర్థుల వద్దనుండి రైల్వే సర్వీస్ కమిషన్‌చే నిర్ణయింపబడ్డిన దరఖాస్తు ఫారమును, అన్ని ముఖ్య స్టేషనులనుండి ఫారము ఒకటికి రూ. 2/- (షెడ్యూల్డు కులము మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు గూ. 0—50) చెల్లించి పొంది, సదరు దరఖాస్తులను ఇంగ్లీషులో పూర్తి చేసి, వయస్సు, అర్హతలు, మార్కు షీట్లు, అనుభవము, కులము (షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగలవారికి మాత్రము) క్రీడ & మొదలైనవానిని అటెస్టు చేయబడిన సర్టిఫికేట్ల కాపీలుతో జతపరిచి, డివిజనల్ పర్సనల్ ఆఫీసరు, (సిగ్నల్ & టెలికం) ఆగ్నేయ రైల్వే, కుర్దారోడ్‌వారికి రిజిస్టర్డు కవరులో సదరు కవరుపైన, "సిగ్నల్ & టెలికంశాఖలో అప్రెంటీసు ఉద్యోగమునకు రిక్రూట్‌మెంటునకై" అను వివరములు వ్రాసి, **2-6-1964** తేదీన లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను.

గరిష్ఠ వయోపరిమితి సడలింపులు (ఎ) షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగలవారికి 5 సం॥లు, (బి) పనిచేయుచున్న IV వ తరగతి రైల్వేసిబ్బందికి (కాజువల్ లేబర్ మినహా) నిర్ణయింపబడిన కనీసపు అర్హతలు కలిగి నిర్ణయించిన ప్రకారము చేయవలసియున్న సర్టిఫికలిగియుండిన 10 సం॥లవరకును, కానీ, సీలింగ్ లిమిట్ ప్రకారము 30 సం॥ల వరకును, (సి) పనిచేయుచున్న III వ తరగతి రైల్వే సిబ్బందిలో నిర్ణయింపబడిన కనీసపు అర్హతలు కలిగియుండి (సడలింపులేవి కేటగిరీ 1 తప్ప) నిర్ణయ ప్రకారం తాత్కాలికముగనైన లేక శాశ్వతముగనైన రైల్వే సర్వీసు చేసియుండిన యెడల 3 సం॥ల వరకును, (డి) మరియు వార్ సర్వీసు అభ్యర్థులకు, రిజర్విస్టులకు, వికలైన కాంటిశికులకు 30 సం॥ల వరకును, (ఇ) ఫ్రెంచిభాషలో నిర్వహింపచుచున్న, భారతదేశములోని మాజీ ఫ్రెంచి స్థావరముల అభ్యర్థులకు 5 సం॥ల వరకును, (ఎఫ్) భారత పౌరుడుగయుండి సిలోన్‌నుండి తిరిగివచ్చినవారికి (తిరుగుదారుడని తెలుపుటకు సిలోన్ గోని భారత హైకమీషనరుచే యివ్వబడిన ఒక సర్టిఫికేట్‌ను దాఖలుచేయవలయును.) 3 సం॥ల వరకును సడలింపులు యివ్వబడును. వయోపరిమితి 1-5-1964 తేదినాటికి తృప్తికరముగా వుండవలయును.

రైల్వే మరియు ప్రభుత్వ సిబ్బందులు తమ శాఖల అధికారిద్వారా దరఖాస్తులు పంపవలయును. అట్లు పంపునపుడు దరఖాస్తు ఫారములోనే గలచోట అధికారి ఉద్యోగహోదా ఆఫీసు స్టాంపు వుండవలెను. దరఖాస్తులను **2-6-1964** తేదినగాని లేక ముందుగా చేరునట్లు పంపవలయును.

అన్ని విషయములను జాగ్రత్తగా పూర్తి చేయకున్నయెడల దరఖాస్తులు నిరాకరింపబడును. ఏవిధమైన కాన్వాసింగ్ చేసినా అభ్యర్థి అనర్హుడు కాగలడు.

అభ్యర్థి తన ఇటీవలి పాస్‌పోర్టు సైజు ఫోటోను దరఖాస్తు ఫారములో తగినచోట అతికింపవలెను.

ఎన్నుకొనబడిన అభ్యర్థులు విజయవంతముగా శిక్షణ పూర్తిచేసిన తరువాత 5 సం॥ల కాలము రైల్వే అడ్మినిస్ట్రేషన్ కోరినయెడల పనిచేయగలనని అగ్రిమెంటు బాండును వ్రాసి యివ్వవలసియుండును. లేనిచో అట్టివారు శిక్షణ పొందుటకైన అన్ని ఖర్చులతోబాటు, శిక్షణ కాలములో యివ్వబడినపూర్తి స్టైయిఫండ్‌ను తిరుగ చెల్లించవలసియుండును. అటువంటి అగ్రిమెంటు తల్లి తండ్రులచే గాని, పోషకునిచేగాని అటెస్టుచేయవలయును.

ఎన్నుకోబడిన 1, 2, 3, 4 కేటగిరీల అభ్యర్థులు సెక్యూరిటీ సొమ్ము క్రింద రు. 25/- చెల్లించవలెను. అప్రెంటిస్ కాలములో శిక్షణ సరిగ పూర్తిచేయనిచో లేక పై తెలిపిన ఏ షరతులైనను పాటించనిచో రైల్వేవారిచేత ఈ సొమ్ము భుక్తపరచబడును.

శిక్షణ విజయవంతమైన తరువాత ఉద్యోగములో చేర్చుకొను విషయములో ఎట్టి గ్యారంటి యివ్వబడదు.

కేటగిరి నెం 1 : అప్రెంటిస్ బ్లాక్ మెయింటైనర్ (గ్రేడు II : 7 ఖాళీలు. (షెడ్యూల్డు కులమువారికి 2 ఖాళీలును, షెడ్యూల్డు తెగలవారికి 1 ఖాళీయు కేటాయించబడును.) శిక్షణ: 2 సం॥ స్టైయిఫండు రు. 110-3-113 లో అంగీకరించిన డి. ఎ. శిక్షణ విజయవంతముగా పూర్తిచేసిన తర్వాత జీతం స్కేలు రు. 130-212 (ఎస్) లో ఉద్యోగము ఇవ్వబడును. వయస్సు: 18-22 సం॥ అర్హతలు: మిడిల్ తరగతివరకు చదివియుండి, మెకానికల్ ట్రైనింగ్ ఒనగబడు ఏ గుర్తించిన టెక్నికల్ సంస్థలోనైనను విజయవంతముగ ఎలక్ట్రికల్ మెకానికల్ కోర్సు పూర్తిచేయవలెను. లేక ఖ్యాతిగల సంస్థ లేక ఒర్క్‌షాపులో ఎలక్ట్రికల్ మెకానిక్‌గా కనీసము 3 సం॥లు అనుభవము వుండవలెను.

కేటగిరి నెం 2 : అప్రెంటిస్ బ్లాక్ మెయింటైనర్ (గ్రేడు III : (ఆర్టిసన్) 5 ఖాళీలు. (షెడ్యూల్డు కులమునకు 1 ఖాళీయు, షెడ్యూల్డు తెగలకు 1 ఖాళీయు కేటాయించబడినది) శిక్షణ, వయోపరిమితి, అర్హత: కేటగిరి 3లోని రీతిగ.

కేటగిరి నెం 3 : (అప్రెంటిస్ సిగ్నల్ మెయింటైనర్ (గ్రేడు III : (ఆర్టిసన్) : 10 ఖాళీలు (షెడ్యూల్డు కులమువారికి 2 ఖాళీయు, షెడ్యూల్డు తెగలవారికి 1 ఖాళీయు కేటాయించబడినది). శిక్షణ: ఒక సంవత్సరము స్టైయిఫండు రు. 110/-లో అంగీకరించిన డి.ఎ.శిక్షణ విజయవంతముగ పూర్తిచేసిన తర్వాత జీతం స్కేలు: రు. 110-180 (ఎస్)లో ఉద్యోగమివ్వబడును. వయస్సు: (కేటగిరి 2,3లకు) 18-25 సం॥ అర్హతలు: మెకానిక్ ట్రైనింగ్ ఒనగబడు గుర్తించబడిన ఏ టెక్నికల్ సంస్థలో పైనను విజయవంతముగ ఎలక్ట్రికల్ ఫిట్టర్ కోర్సు (కేటగిరి 2 నకు) మెకానికల్ ఫిట్టర్ కోర్సు (కేటగిరి 3 నకు) పూర్తిచేసి యుండవలెను. లేక స్కిల్డు ఆర్టిసన్‌గ యుండవలెను.



భారత నేపాల్ సరిహద్దున థైస్లాటన్ వద్ద గండక్ బరాజ్‌కు నేపాల్‌రాజు మహేంద్ర మే 4 వ తేదీన భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సమక్షంలో శంకుస్థాపన చేశారు. బరాజ్ ప్రాంతం సమగ్ర దృశ్యం.

సహకారపద్ధతి ఉత్కృష్టత

ఉపరాష్ట్రపతి ఉద్బోధ

బొంబాయి, మే 2 : ఆర్థికశక్తి వికేంద్రీకరణకు, వర్గరహిత సమాజ స్థాపనకు సహకార పద్ధతే ఉత్తమ మార్గమని ఉపరాష్ట్రపతి జకీర్‌హుస్సేన్ అన్నారు.

భారత్, పాకిస్తాన్, శ్రీలంక, నేపాల్ దేశాలలోని విశ్వవిద్యాలయ అధ్యాపకులకూ, విద్యార్థులకూ సహకార సిద్ధాంతాలలో ఒక మాసం శిక్షణ యిచ్చే కోర్సుకు ఉపరాష్ట్రపతి నేడు ప్రారంభోత్సవం జరిపారు.

(ప్రపంచ విశ్వవిద్యాలయాల సేవా సంఘానికి శాఖ అయిన భారతీయ సంఘము, బొంబాయి విశ్వవిద్యాలయము: కలిసి నిర్వహిస్తున్న ఈ కోర్సుకు ఫిలిప్పీన్స్, ఇండోనీషియా ప్రభృతి దేశాలనుంచి పరిశీలకులు కూడా హాజరవుతున్నారు.

ఉపరాష్ట్రపతి తమ ఉపన్యాసంలో "లా పార్టీనే ప్రధానంగా ఉండే ధోరణికీ, నిరంకుశ ధోరణికీ మధ్యేమార్గం సహకార పద్ధతే నన్నారు.

మాస్కో, మే 2 : నిన్న ఆల్జీరియా అధ్యక్షుడు శ్రీ అహ్మద్ బెన్‌బెల్లాకు 'హీరో ఆఫ్ ది సోవియెట్ యూనియన్' అనే బిరుదు యివ్వబడిందని రష్యా వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

రష్యన్ నాయకులు క్రెమ్లిన్‌లో విందు చేసినప్పుడు శ్రీ బెన్‌బెల్లాకు ఈ బిరుదు నిచ్చి సత్కరించారని 'టాస్' పేర్కొన్నది.

ప్రజాస్వామ్య సామ్యవాదం వ్యక్తిస్వేచ్ఛకు హానికరం

రాష్ట్ర స్వతంత్రపార్టీ విమర్శ : అధికారపక్షం ఉద్దేశాలను కనిపెట్టివుండాలని ప్రజలకు హెచ్చరిక

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, మే 3:

"ప్రజాస్వామ్యసామ్యవాదమనేది మోసపు నినాదం. ఇది అధికారంలోని పార్టీయొక్క నియంతృత్వానికి దారితీస్తుంది. రాజ్యాంగంలో హామీయివ్వబడిన పౌరుని యొక్క వ్యక్తిగత స్వేచ్ఛకు హానికరమైనట్టిది. ప్రజాస్వామ్యము. సామ్యవాదము కలిసికట్టుగా వర్ధిల్లజాలవు" అని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ సర్వసభ్యసమావేశం తీర్మానించింది.

రాజకీయ పరిస్థితిపై చేసిన ఈ తీర్మానంలో, అధికారపక్షము చెబుతున్న ప్రజాస్వామ్యసామ్యవాదంలోని ప్రమాదకరమైన ఉద్దేశ్యాలను ప్రజలు అప్రమత్తులై కనిపెట్టివుండాలని హెచ్చరించడమైనది.

ఈ తీర్మానంలో యింకా ఇలా పేర్కొనబడినది.

"కాంగ్రెసుపార్టీ విధానాలు క్రమంగా దిగజారిపోతుండటాన్ని ఈ మహాసభ పరిశీలిస్తున్నది. విఫలమైనట్లు ఋజువుకుపోయిన విధానాలను కాంగ్రెసుపార్టీ మొండిగా అనుసరిస్తున్నదని స్వతంత్రపార్టీ భావిస్తున్నది. ప్రజాస్వామ్యసామ్యవాదమువాస్తవమైనదనికాదు జాతీయ ఆర్థికవ్యవస్థపై ప్రభుత్వపురుత్తాధికారాన్ని వెలక్కు లుకునేందుకు అనుకూలమైనదనినాదము గనుక అధికారపక్షమువారి ప్రణాళికలను నిరాకరించవలసినదిగా ప్రజలకు ఈ మహాసభ విజ్ఞప్తిచేస్తున్నది పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛను, కుటుంబ స్వేచ్ఛను, వ్యక్తుల వృత్తులను సంరక్షించేందుకు ఈ మహాసభ హామీ కన్నది. స్వతంత్రపార్టీని బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది." ప్రణాళికను గూర్చి, పార్టీ కార్యవర్గం ఆమోదించిన ముసాయిదా తీర్మానంలో యిలావుంది: ధనికులతో గాక, పేద ప్రజలతో ప్రణాళిక ప్రారంభమవాలని స్వతంత్రపార్టీ పిలుపునిస్తున్నది. ప్రణాళికలు ప్రజల సంపదను, శ్రేయస్సును పెంచాలి. కాని ప్రభుత్వ అధికారాన్ని పెంచరాదు. తాము చెబుకుంటున్న లక్ష్యాల సాధనలో కాంగ్రెసు ప్రభుత్వాలు విఫలమైనవి; ఎక్కువ పన్నులు విధించడంలోను, ధరల పెరుగుదలలోను, ఋణభారాన్ని పెంచుకోవడంలోను, ద్రవ్యోల్బణాన్ని తెచ్చిపెట్టడంలోను విజయవంతమయినవి. ఇటీవల పార్లమెంటుకు జరిగిన ఉప ఎన్నికలలో వోటుచేయడం ద్వారా, ప్రణాళిక పద్ధతిపట్ల ప్రజలు తమ అసంతృప్తిని ప్రదర్శించారు.

ఆర్థికాభివృద్ధి సమస్యలపట్ల స్వతంత్రపార్టీ దృక్పథం యిలావుంటుంది; ప్రతిపక్షము, ప్రతివిధానానికి మహాత్మాగాంధీ సూచించిన 'పరీక్ష'ను వర్తింపజేయాలి అమలు జరపేపర్య సమాజంలోని పేదప్రజలకు ఏమైన సహాయకారిగా వుంటుందా? లేదా? అనేది చూడాలని మహాత్మాగాంధి సూచించారు. ఈ దృష్ట్యా ఆహార సరఫరాదులు, మంచినీటి సౌకర్యము, విద్యా, ఉద్యోగాది సౌకర్యాలను కల్పించడంలో సక్రమమైన ప్రాధాన్యతాక్రమముండాలి. ప్రభుత్వ, ప్రైవేటురంగములు నిర్వహించే పాత్రలను పునః కేటాయించాలి. ఉత్పత్తిదారులమధ్య పోటీకి ప్రోత్సాహముండాలి. భూమిశిస్తులో సహా పన్నువిధింపు విధానాలు పునర్నిర్ణయించబడాలి. వ్యవసాయదారులకు తగిన ప్రతిఫలము అభించేట్లు చూడాలి. గుత్తాధికారాలను అరికట్టాలి. ఆర్థిక వ్యవస్థ విస్తరణకు, అనువిధిని తగ్గించేందుకు నియమ నిబంధనలను రూపొందించాలి."

జాతీయ సత్యాగ్రహ సమితి ప్రారంభించిన శాంతియుత సత్యాగ్రహాన్ని రాష్ట్రస్వతంత్రపార్టీ మహాసభ హృదయ పూర్వకంగా మెచ్చుకున్నది. సేవా, త్యాగాలు చేసినందుకు సత్యాగ్రహులను అభినందించినది. త్యాగ్రహుల 5 కోర్కెలను బలపరుస్తూ వాటిని అంగీకరించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని మహాసభ కోరింది

వెనుకబడినవర్గాలకు సాంఘిక న్యాయం

వెనుకబడినవర్గాలకు సాంఘికన్యాయముపై విషయ నిర్ణయసంఘం క్రింద తీర్మానాన్ని అమోదించినది.

"వెనుతున్న ఇతర వెనుకబడినకులాల జాబితా చెల్లనేదని ప్రకటిస్తూను, విదాసంస్థలలో సీట్ల కేటాయింపును, స్కాలర్‌షిప్‌లను, బోర్డింగ్ గ్రాంట్లను, ఆయాశాఖలలో ఉద్యోగాల కేటాయింపును కూడా రద్దుచేస్తూను ప్రభుత్వము యిటీవల జారీచేసిన జి. ఓ విషయంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాలసంఘం చేసుకున్న విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించడమైనది. ప్రభుత్వ జారీచేసిన జి. ఓ. ప్రతిఘాతుక దర్యమాత్రమేగాకుండా సాంఘిక న్యాయాన్ని పూర్తిగా నిరాకరించడమేనని ఈ మహాసభ భావిస్తున్నది. హామీలను రాజ్యాంగంలోని 15 (4), 16 (4), 46, 338, 340 వ అధికరణములలోని నిబంధనలను కాదనటమేనని భావిస్తున్నది. గనుక పై జెప్పిన జి. ఓ. ను, మెమోను ఉపసంహరించుకోవలసిందనీ, కనీసము వెనుకటి ప్రతిపత్తినైనా పుంచవలసిందనీ ఈమహాసభ ప్రభుత్వాన్ని కోరుతున్నది."

బహిరంగ సమావేశం

ఏలూరు, మే 3: ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ద్వితీయమహాసభ బహిరంగ సమావేశము నేటిఉదయం ప్రారంభమైనది. సుమారు 600 మంది ప్రతినిధులు హాజరైనారు. రాష్ట్రస్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ బి. లక్ష్మన్న ఎలాకాన్విక్కరణగావించారు. రాజాజీ, శ్రీ రంగా, శ్రీమతి పారతీరంగా హాజరయ్యారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కొమ్మారెడ్డి భావయ్య ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

శ్రీమతి కొర్లినేని గంగమ్మ రాజాజీని, శ్రీ బి. రామచంద్రారెడ్డిని నూతన పస్త్రాలతో సన్మానించారు.

అధ్యక్షోపన్యాసము

మహాసభకు అధ్యక్షతవహించిన, తమిళనాడు స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ కె. సుందరం మాట్లాడుతూ ఇలా అన్నారు:

"గత 15 ఏండ్లలో కాంగ్రెసుప్రభుత్వం 124 చట్టాలను రాజ్యాంగ నిషేధితికరంగా చేసింది. అందులో భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టముకూడా ఒకటి. ఈ చట్టాలు రాజ్యాంగసిద్ధమని సుప్రీంకోర్టు దీర్పు ఇచ్చినందున, ఈ చట్టాలన్నిటినీ సరిచేసుకునేందుకు ప్రభుత్వం రాజ్యాంగం 17 వ సవరణబిల్లును తెచ్చింది. అసమానతకిరట్టేందుకు కాంగ్రెసు ప్రభుత్వంవారు నిఘా సంఘాన్ని ఏర్పాటుచేశారు. ముందు జైలు శిక్ష అనుభవిస్తుండగనే మంత్రి తిరిగి పూర్వపు పదవిలోకి రాగలిగారు. అవార్తత్వాన్ని పెంచడంలో ఏ ఫలమైనప్పటికీ, ఎక్కువ పన్నులు విధించడముఫలన, లోటు బడ్జెట్‌వల్ల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కాని, అవార్తధాన్యాలవర్తకులు లాభాలు చేసుకుంటున్నారని నిందించడం జరుగుతున్నది. అవార్త వదార్థాల కంట్రోళ్లు విధించబడుతున్నవి. ప్రభుత్వవాణిజ్యసంస్థ, లాభము గడిస్తున్నదని యిటీవలే ముదలియార్ సంఘము నివేదించినది. పెట్రోలు ధరలు, బస్సులపైన రుసుములను క్రమంగా పెంచుతున్నది ప్రభుత్వము. కాని ప్రభుత్వ రవాణాసంస్థ ఎలాటి పన్నువేయలేదు. కొందరు వ్యక్తులు, కొన్నివర్గాలవారు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారనే అరోపణపై బ్యాంకులనుజాతీయంచేయాలనుకుంటున్నారు: భూదేబోర్డుకు ప్రభుత్వము నిధులు యిచ్చింది. ఈ మొత్తము వెంటనే తిరిగి చేతికివచ్చేది కాదు.

పొరుగుదేశాలను నిర్లక్ష్యము చేసినందున భారత్‌కు తనచుట్టూవున్న దేశాలలో ఒక్కటి కూడా మిత్రదేశము లేదు. పిరికి తనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వము అహింసా, తటస్థ విధానాలను వర్ణిస్తున్నది. తత్ఫలితంగా బర్మా, శ్రీలంక, ఆఫ్రికా, పాకిస్తాన్‌లలోని భారతీయులు స్వదేశానికి పంపివేయబడుతున్నారు.

ఒకప్పుడు ప్రపంచములో, దళిత దేశాల కోసం పాటుపడే దేశంగా పరిగణించబడిన భారత్ నేడు హాస్యాస్పదమైనది. ఇందుకు కారణము, పరిపాలించడానికి బదులు ప్రభుత్వము వ్యాపారము చేయడమే. ప్రతిదానినీ జాతీయము చేయాలని ప్రభుత్వము కోరుతున్నది. ప్రతిదీ ప్రభుత్వానికి చెందినదనేది ప్రభుత్వ విధానం. మనము మన వత్తులను చూచినట్టే ప్రభుత్వము ప్రజలను చూస్తుంది. ఇది ప్రభుత్వమువారి సామ్యవాదము."

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కొమ్మారెడ్డి భావయ్య చౌదరి అధ్యక్షునికి తదితర ప్రతినిధులకు స్వాగతము చెబుతూ, కాంగ్రెస్ ప్రభుత్వము 17 ఏండ్ల పరిపాలనలో ఒక్క సమస్యనుకూడా పరిష్కరించలేక పోయిందన్నారు.

దేశ సౌభాగ్యానికి నిస్స్వార్థ సేవ

లాల్ బహదూర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 2 : దేశాన్ని బలిష్ఠంగా, సౌభాగ్యవంతంగా తయారుచేయటానికి స్వార్థరహితంగా ఆత్మార్పణ కావించి పనిచేయాలని, సమైక్యతను నిలబెట్టుకోవాలని ప్రత్యేక శాఖ లేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఖాల్సా (సిక్కు మత ఆదేశం) 266 వ వార్షికోత్సవాన్ని జరపటానికి అఖిలభారత సిక్కు సమాఖ్య ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ప్రస్తుతం దేశం అనేక చిక్కులను ఎదుర్కొంటున్నదని, పాకిస్తాన్, చైనా శత్రుత్వము చూపుతున్నాయని, తూర్పు పాకిస్తాన్ నుండి రోజూ వేలాది మంది భారత్‌కు వలస వస్తున్నారని, సింహళ, బర్మా, కొన్ని ఆఫ్రికన్ రాజ్యాలలో స్థిరపడిన భారతీయులు అక్కడ భద్రత ఉన్నట్టు తోచక భారత్‌కు వలసి వస్తున్నారని శ్రీ శాస్త్రి తెల్పారు. దేశంలో నీలిక శక్తులు తలెత్తటానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు.

సిక్కు గురువుల మాదిరి ఆత్మార్పణ, త్యాగబుద్ధితో కృషిచేస్తే ఈ సమస్యలను పరిష్కరించటం కష్టసాధ్యం కాదని ఆయన తెల్పారు.

శ్రీ శాస్త్రి ఒక గంట ఆలస్యంగా వచ్చారు. షేక్ అబ్దుల్లా తమతో మాట్లాడటానికి వచ్చినందున ఆలస్యమైందని ఆయన చెప్పారు. నేడు మొట్టమొదట నిర్వహించవలసిన పని భారత్—పాకిస్తాన్ ఉపఖండంలో మత సామరస్యాన్ని తగ్గించి రావటం, దాన్ని నిలబెట్టటం అని శ్రీ షేక్ అబ్దుల్లా తనతో అన్నారని, ఈ లక్ష్యాన్ని సాధించటంలో తన సహాయం ఉంటుందని షేక్ హామీ యిచ్చారని శ్రీ శాస్త్రి తెల్పారు.

లావోస్‌లో మితవాదవర్గానికి స్వస్తి: సౌవన్నాకే సైనికాధికారాలు

పథేట్ లావో సహకారానికి విజ్ఞప్తి

వియన్‌టియేన్, మే 3.

మితవాదులను, తటస్థులకుమధ్య కొత్తపొత్తు ఏర్పడిందని, ఇక దక్షిణవర్గం అంతమవుతుందని లావోస్ తటస్థవర్గ ప్రధాని శ్రీ సౌవన్నాఫామా నిన్న విలేఖరులగోష్ఠిలో వెల్లడించారు.

కమ్యూనిస్టు అభిమానవర్గం పథేట్‌లావో నాయకుడు సౌఫన్‌వాంగ్‌ను అధివారంలోనుండి కలుపుకొని మిశ్రమ ప్రభుత్వ విజయం అంతిమ కృషిలో సహకరించవలసిందని కోరుతున్నట్లు శ్రీ సౌవన్నాఫామా తెలియజేశారు.

ఏప్రిల్ 19 న జరుగుబాటు జరిపిన మితవాదవర్గ సేనానులు తుదకు శ్రీ సౌవన్నా మంత్రివర్గం తిరిగి అధికారంలోకి రావడానికి అంగీకరించారుకాని ప్రభుత్వంలో మటుకు పెద్దమార్పులు అత్యవసర మన్నారు.

ప్రభుత్వానికి నిజమైన కార్యనిర్వహణాధికారాలు వుండగలవని, రక్షణమంత్రి తన సైనిక వ్యవహారాలన్నీ చూచుకోగలనని, మితవాదవర్గం దళాలన్నీ తన ఆదీనంలో వుంటవని సౌవన్నా రాకుమారుడు అన్నారు.

మితవాదవర్గం తమ సైనికాధికారాన్ని పూర్తిగా తనకు హస్తగతం చేసినందున తాను తీవ్రకృషి నల్పుతున్నట్లు పథేట్‌లావోలు గ్రహించదగునని కూడా ఆయన వక్కాణించారు. తన శమ జయప్రదం కాగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

జోగీంద్రనాథ మండల్ అరెస్టు

కలకత్తా, ఏప్రిల్ 30 : పాకిస్తాన్ మాజీ కేంద్ర మంత్రి శ్రీ జోగేంద్రనాథ్ మండల్‌ను నేడిక్కడ హావురాస్టేషను ఎదుట రక్షణ నిబంధనాల క్రింద అరెస్టు చేశారు. పాక్ అల్ప సంఖ్యాకుల రక్షణ సంఘంతో ఈయనకు సంబంధం కలదని తెలిసింది. ఈ సంఘం ప్రస్తుతం పాక్ ఆర్థిక దిగ్బంధనకై ఆందోళన సాగిస్తున్నది.

ప్రత్యక్షపుపన్నుల వసూళ్లు

న్యూఢిల్లీ, మే 1 : మొదట నిర్ణయించిన పన్ను డిమాండు నోటీసును అప్పీలేట్ అధికారులు మార్చిన పక్షంలో ప్రత్యక్షపు పన్నుల వసూలు వద్దతిని క్రమబద్ధం చేసేందుకు ఉద్దేశించిన బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

పన్నుల చట్టాల కొనసాగింపు స్వాధీన విధానాల బిల్లుగా పరిగణించబడిన ఈ బిల్లు ఇక రాజ్యసభ పరిశీలనకు వెడుతుంది.

పన్ను డిమాండు నోటీసును అప్పీలేట్ అధికారులు మార్చిన పక్షంలో పన్ను వసూలుకు కొత్త చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు యిచ్చినందున పై బిల్లు రూపొందించబడింది.

నాయని విరమణ

హైదరాబాద్, మే 1: తెలుగు కవి శ్రీ నాయని సుబ్బారావుగారు ఆకాశవాణి ఉద్యోగమునుండి రిటైరు అయ్యారు. స్టేషన్ డైరెక్టరు శ్రీ వి. కృష్ణమూర్తి అధ్యక్షతన సభజరిపి ఆకాశవాణి సిబ్బంది శ్రీ సుబ్బారావుకు వీడ్కోలునిచ్చి చేశారు. ఈ సందర్భమున శ్రీ స్నానం నరసింహారావు, శ్రీ న్యాపతి రాఘవరావు మాట్లాడారు. శ్రీ భాస్కరభట్ల కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

హక్కుల సంఘం

శ్రీ గోవిందరాజులు నాయుడు యం. యల్. సి. కి వ్యతిరేకముగా వచిన హక్కుల భంగము సమస్యను పరిశీలించే నిమిత్తము హక్కుల సంఘం మే 11 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సమావేశమౌతుంది.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, మే 2: శ్రీ బి.హెచ్. ఎస్.ఆర్.మాణిక్యరావు గ్రేడు II సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్‌ప్రాసిక్యూటరుగా తాత్కాలికముగా గుంటూరులో గ్రేడు I అసిస్టెంటు పబ్లిక్‌ప్రాసిక్యూటరుగా నియమించారు.

గ్రేడు 1 అదనపు అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె.బాలకృష్ణను గ్రేడు 1 అసిస్టెంటు పబ్లిక్‌ప్రాసిక్యూటరు గుంటూరు నియమించారు. శ్రీ మాణిక్యరావు గ్రేడు 1 అదనపు అసిస్టెంటు పబ్లిక్‌ప్రాసిక్యూటరుగా ఉంటారు.

శ్రీ ఐ.నరసింహారావును అనంతపురం జిల్లాలో ద్వితీయశ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు. శ్రీ సి.సుబ్బారావును అనంతపురంజిల్లాలో ద్వితీయశ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు.

* * *

హైదరాబాద్, మే 1 : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అధికారిత్వ అభివృద్ధి కమిషనర్ శ్రీ ఎం. పురుషోత్తమపాయికి మే 5 వ తేదీ నుండి నెల్లాళ్లు శలవు మంజూరు అయింది.

ప్రస్తుతము శలవులో ఉన్న రెవిన్యూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ కె. ఎస్. అనంతరామన్ ఐ. సి. ఎస్. ను నిలిపించి శ్రీ పాయి స్థానే ప్రధాన కార్యదర్శిగను, అభివృద్ధి కమిషనరుగను నియమించారు.

హైదరాబాద్ డివిజన్ భీమా కార్యకర్తల సంఘం

హైదరాబాద్, ఏప్రిల్ 28 : నిన్న జరిగిన సర్వసభ్య సమావేశములో ఈ క్రిందివారు 1964—65 సంవత్సరానికి హైదరాబాద్ డివిజన్ జీవితభీమాకార్యకర్తలసంఘకార్యనిర్వాహకులుగా ఎన్నికైనారు. అధ్యక్షుడు—శ్రీ ఆర్. జి.బజాజ్, ఉపాధ్యక్షుడు శ్రీ సి.వి. పంత్. ప్రధాన కార్యదర్శి— శ్రీ ఎం.ఎల్.దంత్వాలే, సంయుక్త కార్యదర్శి— శ్రీ ఎస్.ఎం.హెచ్ భాద్రి, కోశాధికారి— శ్రీ జి.సి.బ్రహ్మపుర్కార్, శ్రీయుతులు కె.సత్యమూర్తిరావు పి. కె. పాండురంగారావు, కె. బాలకిషన్‌రావు, జగ్గారెడ్డి, వి. ఎల్‌రావు బక్షీఖాన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

గుంటూరు జిల్లాలో పంచాయతీ ఎన్నికలు

ఓటర్ల జాబితాలలో లోపాలు సవరించే వరకు వాయిదా వేయాలని విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మే 3 ఓటర్ల జాబితాలలోని లోపాలు సవరించబడే వరకు గుంటూరు జిల్లాలో పంచాయతీ ఎన్నికలను వాయిదా వేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల కమిషనర్‌ను జిల్లా పంచాయతీవోటర్ల సమావేశం కోరింది.

గతరాత్రి జరిగిన ఈ సమావేశానికి, జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ జె. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలను వాయిదా వేయవలసిందిగా. అందుకు సంబంధించిన అధికారులకు విన్నవించుకొనేందులు సర్వ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, కె. ఆంధ్రసేనారెడ్డి, బి. వి. శివయ్యగార్లతో కూడిన ప్రతినిధి వర్గాన్ని ఢిల్లీకి, హైదరాబాద్‌కు పంపడానికి తీర్మానించడమైనది.

పంచాయతీ ఎన్నికలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతూ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్‌లు ఈవారంలో దాఖల్ చేయబడవచ్చునని తెలుస్తున్నది.

కాంగ్రెసు నాయకులు ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని, ఫలితంగా చాలామంది బినామీ వోటర్లు, ఓటర్ల జాబితా కెక్కుతున్నారని, ప్రతిపక్షాలకు చెందిన కొద్దిమైన ఓటర్లు కొన్ని నూర్లమందిపేర్లు వోటర్ల జాబితానుండి తొలగించబడినవని ఈ సమావేశంలో వక్తలు తీవ్రంగా విమర్శించారు.

ఓడిపోయిన పోలీసులకు 26 సం॥ రాలు ఖైదు

ఇద్దరు ఆఫ్రికన్లను చిత్రవధ చేసిన ఫలితం

జోహాన్స్‌బర్గ్, మే 3 : ఇద్దరు ఆఫ్రికన్ అనుమానితులను చిత్రహింసలకు గురిచేయటంలో పాత్ర తీసుకున్నందుకు శ్వేతజాతీయులైన నలుగురు దక్షిణాఫ్రికా పోలీసులకు, కోర్టుగుమస్తా ఒకనికి మొత్తం 25 సంవత్సరాల కారాగారవాసం, 26 కొరడాదెబ్బలుశిక్షగా విధింపబడింది.

ఈ ఆఫ్రికన్‌లను హింసించిన విధానాన్ని జస్టిస్ ఏ. జె. స్మి

పట్నాలకు నీటిసరఫరా, పారిశుధ్య పథకాలు

వెయ్యి కోట్లు ఖర్చు : 15 ఏండ్లు గడువు : హెల్త్ ఇంజనీర్ల గోష్ఠి సిఫార్సు

న్యూఢిల్లీ, మే 3: పట్టణాలలో నీటిసరఫరా, పారిశుధ్యం పథకాల అమలుకు 15 ఏండ్లు గడువుపెటుకుని పనిచేయాలనీ' ఇట్లా చేస్తేనే కురదలా వుండిపోయినవనీ పూర్తికాగలదనీ వివిధ రాష్ట్రాల పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు అభిప్రాయపడ్డారు.

ఈ ఇంజనీర్ల గోష్ఠి ఒకటి ఇక్కడ ఇవ్వాళే ముగిసింది. ఈ పని 15 ఏండ్ల మీంజుకులె వెయ్యికోట్ల రూపాయలు కావలసి వుంటుందని వీరు అభిప్రాయపడ్డారు.

అంటే సాలీనా దాదాపు నూరుకోట్లు ఇందుకు ఖర్చు కావలన్నమాట. ఇవ్వడు ప్రణాళికలో ఇందుకు 5 ఏండ్లకు 89 కోట్లు కేటాయించివున్నారు.

ప్రణాళికలో నిర్దేశించిన కార్యక్రమమూ కేటాయింపూ వాస్తవపరిస్థితికి అనుగుణంగా లేవనీ, పైగా సాలీనా కేటాయింపులు అనిశ్చితంగా వుంటూ వుండటంవల్ల ముందుగా పథకాలు నేయటానికీ, సాధనసామగ్రి సమకూర్చుకోవటానికీ ఆటంకం కలుగుతోందనీ ఈ గోష్ఠిలో వక్కాణించబడింది.

ఈ పరిస్థితిని చక్కదిద్దే నిమిత్తం ఈ కార్యక్రమాన్ని అమలు జరపటంలో తమ విధానమేమిటో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టంగా నిర్ణయించుకొని వెల్లడించటం అవసరం అనీ ఈ ఇంజనీర్లు భావించారు. తాము సూచించిన ప్రకారం 15 ఏండ్ల గడువుతో భారీయెత్తున ఈ కార్యక్రమాన్ని అమలుజరిపితే అందుకు కావలసిన దేవ్యాది సాధనసంపత్తిని సమకూర్చుకోవటం మెట్లాగో కూడా వీరు చర్చించారు.

మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల పథకాలు వుంటే వాటికి వెర్రించేదానికంటే అవిలేనిచోట వాటికోసం పారుడు ఖర్చు పెట్టేది చాలా అధికం. కాబట్టి ఈ సదుపాయాలుచేసి అందుకయేఖర్చును పొదుపరిచే రాబట్టటమే మంచిది. ఈ కార్యక్రమాలు త్వరితగతిని అమలు జరగకపోవటానికి ఒక ప్రధానకారణం స్థానికసంస్థలు సబ్సిడీకోసం కేంద్ర రాష్ట్రప్రభుత్వాలపై ఆధారపడటం. అట్లాగాక, ప్రభుత్వం పథకాలూ పనికి ప్రత్యేకం బుణాలుతీసుకొని వాటిని స్థానికసంస్థలకు అందజేయటము, లేదా స్థానికంగానే ఆటువంటి బుణాలుచేసే సంస్థలను ఏర్పాటుచేయటము ఉపయోగకరంగావుంటుంది. మంచినీటిసరఫరా, మురుగునీటి పారుదలకు వన్నులే వనూలుచేయటం, అదనంగా కావలసిన డబ్బును సేకరించటం ఈ సంస్థలపని అయివుండాలి. స్థానికసంస్థల ఆధీనత ఇవి పని చేయాలి. ఈ సంస్థల ఏర్పాటుకు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ ఒక చట్టాన్ని చేయాలి ప్రపంచబ్యాంకు మొదలైన అంతర్జాతీయ సంస్థలనుంచికూడా బుణాలు తీసుకోవాలి అని ఈ గోష్ఠిలో అభిప్రాయపడ్డారు.

లక్నోలో అశోక మెహతావరం సభ

ఇతరులు పాల్గొనే అవకాశం

లక్నో, మే 3: సోషలిస్టు కార్యకర్తల సమావేశం ఇక్కడ జూన్ మొదటి వారంలో జరుగుతుంది. సమావేశానికి ఈ అశోక మెహతావర్గం ప్రజాసోషలిస్టులేగాక, ఇంకా ఇతరులు గూడా పాల్గొనగల సావకాశంవున్నదని శ్రీ జస్వంత్ మెహతా, డా॥ శాంతి పటేల్‌లు నేడు వెల్లడి చేశారు.

శ్రీ మెహతా, డా. పటేల్ ఈ ఇద్దరు పి. ఎస్. పి. లో అశోక్‌మెహతావర్గం నాయకులే. లక్నోలో ప్రధానులు. నేడు విలేకరులతో మాట్లాడుతూ, లక్నోలో జరిగే సోషలిస్టు కార్యకర్తల సమావేశానికి, "ప్రజాస్వామ్యవాదం అంటే విశ్వాసం వున్నవారు 1942 ఉద్యమంలో పాల్గొన్నవారు, కాంగ్రెస్ సోషలిస్టుపార్టీలో సభ్యులుగా వుండివున్నవారు అది సోషలిస్టుపార్టీ సభ్యులు" అంతగూడా పోజరుకావచ్చునని ఈ సమావేశం ఒక్క "మెహతావర్గం సోషలిస్టులకు" పరిమితంకాలేదు మాత్రమే జరగదని అన్నారు.

ఈ పని జరిగే పి. ఎస్. పి. వార్షిక మహాసభలకు అశోక్‌మెహతావర్గం హాజరుకాదని వికదం చేశారు. మాకు పార్టీ ముఖ్యులతో సంబంధం లేదు. దేశాన్ని ఒక ప్రత్యేకమైన పద్ధతిలో నడిపించేందుకు పనిజరగడం కావాలి అన్నారు.

లక్నోలో జరిగే సభకు 'ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని సమీకరించి, నిష్ఠవం చేయడానికి పూనుకోవలసిందే రంగా హాజరు కాగలరన్నారు.

'మీరు కాంగ్రెస్‌లో చేరుతారా; లేక వేరే పార్టీని ఏర్పాటు చేస్తారా? అని అడగ్గా, ఆ వ్యవహారాలన్నీ లక్నోసభలో నిర్ణయం అవుతాయన్నారు.

న్యూఢిల్లీ, మే 1 : గుత్త పద్ధతుల నిరోధక సంఘం చేసు న్యాయమూర్తి శ్రీ కె. సి. దాస్ గుప్తా అధ్యక్షతన ప్రత్యేక ఏర్పాటుగా సమావేశమైంది. ఈ సంఘం తాలూకు సభ్యులు దాదాపుగా అందరు ఈ సమావేశానికి హాజరైనారు.

జలవిద్యుత్ కేంద్రాలు

రష్యానుంచి యంత్రాలు

మాస్కో, మే 3. దేశంలో వివిధ ప్రాంతాలలోను జలవిద్యుత్కేంద్రాల స్థాపనకుగాను అవసరమయ్యే యంత్ర సామగ్రి రష్యా భారత్‌కు సరఫరా చేస్తుంది.

రష్యా సహాయంతో ఆరు జలవిద్యుత్ కేంద్రాలు నెలకొల్పబడుతున్నాయి. ఇప్పుడు ఏడో కేంద్రాన్ని ఒరిస్సాలో నెలకొల్పడానికి ఆలోచనలు జరుగుతున్నాయి.

ఒరిస్సాలో నెలకొల్పబడనున్న కేంద్రం విషయమై రష్యా నిపుణులకు, ఒరిస్సా అధికారులకు మధ్య ఒప్పందం కుదిరిందనీ దీనిమీద ఈనెల రెండోపక్షంలో మాస్కోలో సంతకాలు జరగవచ్చనీ సోవియట్ మెషినెల్ స్పోర్టు ప్రతినిధి ఒకరు చెప్పారు.

సినిమాలలో నటించే వారికి శిక్షణ

సంస్థ స్థాపనకు సంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 3 : సుప్రసిద్ధ చలనచిత్ర నటీమణి శ్రీమతి జి. వరలక్ష్మి హైదరాబాదులో చలనచిత్రాభినయంలో శిక్షణ యిచ్చే ఒక సంస్థను ప్రారంభించాలనుకుంటున్నారు. ఈనెలాఖర దాదాపు వచ్చే స్వాతంత్ర్య దినోత్సవనాటికి ప్రారంభింపబడుతుంది.

అశోకా మూవీస్ వారు తీస్తున్న 'సుమంగళి' తెలుగుచిత్రం షూటింగ్‌కు ఆమె ఇక్కడకు వచ్చారు.

చలనచిత్రాభినయాన్ని వృత్తిగా స్వీకరించటానికి యువతీయువకులకు ప్రోత్సాహం యివ్వదలిచి ఆమె ఈ శిక్షణ కేంద్రాన్ని నెలకొల్ప నున్నారు. ఆమె త్వరలో హైదరాబాదులో స్థిరపడనున్నారని కూడా తెలుస్తున్నది.

'మచిలీపట్నం' పురపాలక సంఘం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 3: కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం పురపాలక సంఘం పేరును మచిలీపట్నం పురపాలక సంఘంగా మార్చటానికి సంకల్పించినట్టు గెజిట్‌లో ప్రకటన వెలువడింది. ఈ ప్రతిపాదనపట్ల అక్షేపణ ఉన్న ఆ స్థానికప్రాంత నివాసులెవరైనా ఏప్రిల్ 23 వ తేదీనుండి ఆరు వారాలలోగా రాష్ట్రప్రభుత్వానికి తన అభిప్రాయాలను తెలియపరచుకొనవచ్చును.



సైప్రస్‌లో శాంతి సంరక్షణకై పనిచేస్తున్న సమితి బలాల శిబిరం దృశ్యం.

శాంతి స్థాపనకు భారత కృషి

కుజ్నెట్‌సోవ్ జోహార్లు: మాస్కోలో భాషాకు విందు

మాస్కో, మే 2 : శ్రీ నెహ్రూ నాయకత్వంలో భారత ప్రభుత్వం, ప్రజలు ప్రపంచంలో శాంతి, మైత్రి, నిరాయుధీకరణలను సాధించటానికి కృషి చేస్తున్నారని రష్యా ఉప విదేశాంగమంత్రి శ్రీ వి. వి. కుజ్నెట్‌సోవ్ మొన్న యిక్కడ ఉద్ఘాటించారు.

భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ ప్రముఖ భారతీయ శాస్త్రజ్ఞుడు శ్రీ హెచ్. ఎల్. భాభా గౌరవార్థం విందు చేశారు. ఆ విందులో మాట్లాడుతూ శ్రీ కుజ్నెట్‌సోవ్ రష్యన్లు, భారతీయులు మైత్రి ప్రపంచ శాంతికొరకట్టిపోమిగా ఉలబడుతున్నదనిఅన్నారు.

శ్రీ కౌల్ రష్యన్ శ్రేయస్సును కోరుతూ పానీయాన్ని సేవిస్తూ రష్యన్ల సహకారానికీ, మైత్రికీ భారత్ ఆనందిస్తున్నది. గర్విస్తున్నది అని చెప్పారు.

రష్యా శాస్త్ర అకాడమీ అధ్యక్షుడు శ్రీ కెల్డిష్ మానవాభ్యుదయానికి కృషిచేస్తున్న శాస్త్రజ్ఞులు, రాయబారుల సంక్షేమాన్ని కోరారు. ఆయన శ్రీ భాభాకు జోహారు అర్పించారు.

అణుశక్తి శాంతియుత వినియోగం తాలూకు రష్యన్ సంప్రదాయకుడు శ్రీ పెట్రోవ్‌సాంట్ భారత శాస్త్రం, ముఖ్యంగా భారత అణుశక్తి సంఘం సాధించిన అభివృద్ధిని మెచ్చుకున్నారు.

శ్రీ భాభా రష్యా ప్రభుత్వం, శాస్త్రజ్ఞులు, ప్రజలు భారత్ కిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెల్పారు. విజ్ఞాన శాస్త్రాన్ని మానవాభ్యుదయానికి వినియోగించటంలో, అణుశక్తి శాంతియుత వినియోగానికి తన సాధన సంపత్తిని మళ్లించటంలో రష్యా ఇతర దేశాలకు మార్గదర్శి యైనదని ఆయన మెచ్చుకొన్నారు.

ఇండోనేషియా యుద్ధానికి దిగితే తీవ్ర ప్రతిఘటన

ఇతర రాజ్యాల జోక్యం కూడా సంభవమని టుంకూ : కొత్త మంత్రివర్గ ప్రమాణస్వీకారం

కౌలాలంపూర్, మే 3 :

మలేషియా ప్రతిఘటనోద్యమంలోకి 210 లక్షల మంది వాలంటీర్లను దించ సుకర్నో (ఇండోనేషియా అధ్యక్షుడు) యత్నించడం హాస్యాస్పదమని మలేషియా ప్రధాని శ్రీ టుంకుఅబ్దుల్ రహ్మాన్ నిన్న విమర్శించారు.

ఇన్నాటి రాజభవనంలో కొత్త మంత్రివర్గ ప్రమాణ స్వీకారానంతరం టుంకూ విలేకరులతో మాట్లాడుతూ ఆదివారంనాడు జకార్తాలో జరుగగల బ్రహ్మాండమైన సభలో మలేషియ ప్రతిఘటన వలంటీర్లకు కార్యాదేశం యివ్వబోతున్నట్లు శుక్రవారంనాడు డాక్టర్ సాకర్నో చేసిన ప్రకటన గురించి ప్రస్తావించారు.

ఇండోనేషియాను యుద్ధంలోకి దించే ముందు సుకర్నో ఒకటికి రెండుసార్లు ఆలోచించడం మంచిదన్నారు.

"సుకర్నో 210 లక్షల మందిని మలేషియాలోకి పంపడమంటే అక్షరాలా యుద్ధ ప్రకటన జరగకపోయినా యుద్ధం చేయడమే అవుతుంది. అంటే ఏ చిన్నదేశానికి క్షేమభద్రతలు లేవన్నమాట. అదే జరిగితే శాంతిని కాంక్షించే ఇతరదేశాలు జోక్యంచేసుకోక తప్పదు" అని మలేషియా ప్రధాని అన్నారు.

ప్రభుత్వపక్షమైన అలయన్స్‌పార్టీ, గత వారం దేశమంతటా జరిగిన సాధారణ ఎన్నికలలో, అత్యధికమైన మెజారిటీతో గెలుపొందింది. తత్ఫలితంగా 15 మంది సభ్యులు కలకొత్త మంత్రివర్గంలో అధికారప్రమాణస్వీకారం చేసింది. శ్రీ టుంకూ అబ్దుల్‌రహ్మాన్ ఈసారి కూడా విదేశాంగశాఖపై అధ్యక్షం వహిస్తారు. కొత్తగా ఏర్పాటయిన సంస్కృతి, యువజనం, క్రీడలు అనేశాఖకూడా ఆయన యాజమాన్యంలోనే వుంటుంది.

రక్షణ సంసిద్ధతకు అత్యధిక ప్రాధాన్యాన్ని కొత్త మంత్రివర్గం యిస్తుందని, రక్షణ సన్నాహాలను ద్విగుణీకృతం చెయ్యదలచామని, ఇండోనేషియానుంచి ఎట్టి ప్రమాదాన్నయినా ఎదుర్కొనేందుకు తమవంతే గట్టి పథకాలు తయారుచేసి వుంచామనికూడా ఆయన వెల్లడించారు.

బట్లర్ అభిప్రాయం

టోకియో, మే 3 : మలేషియా పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించవలెనని జపాన్‌నాయకులవలె తానూ అభిప్రాయపడుతున్నానని బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ ఆర్. ఏ. బట్లర్ నిన్నటికిక్కడ పేర్కొన్నారు.

జపాన్ ప్రధాని ఇకేదాతోను, విదేశాంగమంత్రి ఒహిరాతోను శ్రీ బట్లర్ నిన్న విడివిడిగా సంభాషణలు జరిపారు.

మలేషియా విషయంలో ఎటువంటి చర్చ తీసుకోడానికి అడుగురాలేదని ఉభయులూ భావించినట్లు తెలుస్తున్నది.

పంచాయతీలకు ఏకగ్రీవ ఎన్నికలు

బహుమతులు యివ్వనున్నట్లు చెన్నారెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 3: హైదరాబాదు జిల్లాలోని తాండూరు పంచాయతీ సమితి శ్రీ ఎం. మానిక్‌రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని జరిపింది. రాష్ట్ర ప్రణాళిక, పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ చెన్నారెడ్డి కూడా సమావేశానికి హాజరైనారు.

దారిద్ర్య నిర్మూలనకు, గ్రామీణ ప్రాంతాలలో జీవన ప్రమాణాలను అభివృద్ధి పరచటానికి సమష్టికృషి అవసరమని శ్రీ చెన్నారెడ్డి ఉద్ఘాటించారు. పోటీలేకుండా ఎన్నికలు రిగే గ్రామపంచాయతీలకు ప్రభుత్వం రు. 2,500 ల నుండి రు. 5000 వరకు బహుమతులు నిస్తుందని ఆయన తెల్పారు.

పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఎం. మానిక్‌రావు ఈ సమితి కార్యకలాపాలతాలూకు నివేదికను సమర్పించారు.

కాశ్మీర్‌పై మండలి చర్చ అనవసరమని చాగ్లా

ఇండో-పాక్, నెహ్రూ-అబ్దుల్లా చర్చలపై వ్యాఖ్య: మొత్తం సమస్యను పునస్సమీక్షించాలని సూచన

లండన్, మే 3 :

మే ఐదవతేదీ నుంచి కాశ్మీర్‌పై చర్చకు భద్రతామండలి సమావేశం కావలసిన అగత్యం. భారత్‌కు సంబంధించినంతవరకు లేదని, సమావేశం సమర్థనీయంకూడా కాదని భారత విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా నేడిక్కడకు విమానంలో రాగానే విలేకరులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

మండలి సమావేశంలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించే నిమిత్తం న్యూయార్క్ వెడుతూ దోవలో లండన్ విమానాశ్రయంలో ఆగినప్పుడు ఈ గోష్ఠి జరిగింది.

తాను చెయ్యవలసిన ప్రసంగానికి యింకా రూపురేఖలు తీర్చి దిద్దుతున్నానని, అనుకోన్నంత సంగ్రహంగా ప్రసంగం వుటుందో లేదో చెప్పజాలనని శ్రీ చాగ్లా అన్నారు.

క్రితంసారి భద్రతామండలి సమావేశం జరిగినప్పుడు భారత్, పాకిస్తాన్‌లు సంప్రతింపులు ప్రారంభించినవని, నందా — పాకీ బుల్లాకు రెండవపడత చర్చలు త్వరలోనే పునఃప్రారంభం కాగలవని, ఈ అంశాలకే తన ప్రసంగంలో అధిక ప్రాధాన్య మివ్వదలచానని భారతమంత్రి చెప్పారు.

భారతప్రధాని శ్రీ నెహ్రూకు, షేక్ అబ్దుల్లాకు మధ్య సంప్రతింపులు జరుగుతున్నట్లుకూడా తాను చెప్పదలచానన్నారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి బౌద్ధులు, క్రైస్తవులు, హిందువులు తండోపతండాలుగా తరలి వస్తున్నవిషయంకూడా మండలి గుర్తించక తప్పదన్నారు.

భారత్‌పై పాకిస్తాన్ దురాక్రమణ జరిపినప్పటినుంచి, భారత భూభాగంలో ఆదియింకా తిష్ఠవేసుకొని వుండడంవరకు మొత్తం కాశ్మీర్ సమస్యను మండలి పునఃపరిశీలించవలెనని తన అభిప్రాయమన్నారు.

మండలిలో చర్చ ఎంతకాలం కొనసాగగలదో తాను చెప్పజాలనని, చర్చలు అసంపూర్ణం కాక తప్పదనిమాత్రం చెప్పగలనని చాగ్లా నుడివారు.

న్యూయార్క్‌నుంచి భారత్‌కు తిరిగివెళ్ళేటప్పుడు లండన్‌లో కొద్దిరోజులు వుండవలెననుకొంటున్నానన్నారు. భారత్‌లో అంతర్జాతీయ విద్యా మహాసభ జరుగనున్నదని చెప్పారు.

విద్యార్థుల ఉసిరేగింపు

శ్రీనగర్, మే 3 : దాదాపు 200 మంది విద్యార్థులు కాశ్మీర్‌లో జనవాక్యం జరగాలన్న నినాదాలు చేస్తూ పూరేగింపు జరిపారు. ఆ తర్వాత సమితి సైనిక పర్యవేక్షకుల కార్యాలయం వద్దకు వెళ్లి, అక్కడివారికి ఈ విద్యార్థులు ఒక తీర్మానాన్ని అందజేశారు. ఇందులో గూడా వీరు కాశ్మీర్‌లో జనవాక్యం జరగాలని కోరారు.

సమితి ప్రధాన సైనిక పరిశీలకుడు జనరల్ నిమోతాను ఈ తీర్మానాన్ని సమితికి పంపిస్తానన్నారు. తాము ఇక్కడ సరిహద్దుల్లో అతిక్రమణలు జరక్కుండా చూడ్డానికీ, పర్యవేక్షించడానికి మాత్రమే వున్నామనీ, రాజకీయాలతో తమకు సంబంధం లేదని వారికి చెప్పారు.

న్యూఢిల్లీ, మే 1 : షేక్ అబ్దుల్లా జమ్మూ కాశ్మీర్ సదర్—ఇ-రియాసత్ డా. కరణ్ సింగ్‌ను ఆయన ఢిల్లీ నివాసంవద్ద దర్శించటానికి వచ్చినప్పుడు, ఖాదీ పైజమాలు జవహర్‌కోటు ధరించారు.

డా. కరణ్ సింగ్‌తో ఆయన చర్చలు ఆసుకోకుండా పొడిగించబడ్డాయి. షేక్ 75 నిమిషాలపైగా ఆయనతో సంభాషించారు

వైశ్యుల అభ్యున్నతికి దక్షిణ ఇండియా వైశ్యసంఘం సేవ

షష్టిపూర్తి ఉత్సవాలలో ప్రముఖుల జోహార్లు

మదరాసు, మే 3 : వైశ్యసంఘంలో సౌందర్యసిపాసను రేకెత్తించటానికి, నాటకీయ కళలపట్ల అభిరుచినిపెంపు చేయటానికి దక్షిణ ఇండియా వైశ్య సంఘాన్నిస్థాపించి ఎంతో సేవచేసిన దేసునమ్మాళ్వార్ చెట్టి, సర్ముత్తా వెంకటసుబ్బారావులాంటి వైశ్యప్రముఖులు పవిత్రస్మృతికిఈసంఘం జోత్సవసంవత్సర షష్టిపూర్తి ఉత్సవాల సందర్భంలో జోహార్లు అర్పించబడ్డాయి.

ఈ సందర్భంలో యీ 1 వ తేదీ సాయంత్రం రజా అన్నామలై హాలువద్ద ఏర్పాటు చేయబడిన ఉత్సవాలను వైశ్యసంఘం అధ్యక్షులు పి. శేషాచలంగారు అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వెంకటస్వామి అధ్యక్షునికీ, తదితర ప్రతినిధులకు స్వాగతం చెప్పగా దక్షిణ ఇండియా వైశ్యసంఘం, 1905 మే 1 న ప్రారంభింపబడినప్పటినుంచి, సంఘసభ్యుల ఉన్నతికి కొనసాగిస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ముఖ్యంగా 1932 నుంచి యీ సంఘం, తన సభ్యుల సామాజిక వికాసానికి కొనసాగిస్తున్న సాంస్కృతిక వైజ్ఞానిక కార్యకలాపాలను యీసమయంలో శ్రీ పి. రంగనాథ్ చెట్టి నిర్వహించిన భూమికను ఆయన ప్రస్తావించారు. సంఘం తమలాంటి యువకుల చేతులలో బాధ్యతనుంచారు.

ఈ 60 సంవత్సరాలలో రెండు తరాలవారి విజ్ఞాన వికాసానికి దోహదం కలిగించిన సంఘాన్ని శ్రీ శేషాచలం ప్రస్తుతించారు.

శ్రీయుతులు పి. భాష్యంచెట్టి, బ్రాలా సదస్యులు గారలు గూడా ప్రసంగించారు.

ఈ సందర్భంలో ఆంధ్ర అర్బన్ బ్యాంకు వారు, శ్రీ రావికొండలరావు రచించిన 'నాలుగిళ్లవాడి' నాటకాన్ని దక్షిణ ఇండియా వైశ్య సంఘం సభ్యులు శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ నటించిన 'పంతి పదంతం' అనుపాత్ర నాటకాన్ని సమర్థతతో ప్రదర్శించారు.

వదంతులపై మంత్రివర్గ ప్రతినిధి ఖండన

హైదరాబాద్, మే 1 : నైజాం నవాబు దారుడు శ్రీ తారపోరవాలాపై కేసును రాష్ట్ర ప్రభుత్వము: ఉపసంహరించుకున్నట్లు వచ్చిన వదంతులను నేడు మంత్రివర్గ ప్రతినిధి ఒకరు ఖండించారు.

రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు చేసిన ఉపన్యాసమును దృష్టికి తీసుకొనిరాగా శ్రీ గుప్తాకు అందిన సమాచారము: తప్పు అని కేసును ఉపసంహరించాలనే ఆలోచన సంగతి ప్రభుత్వానికి తెలియదని ఆ ప్రతినిధి చెప్పారు.

కమ్యూనిస్టుల చీలికకు చైనా కారణం కాదు

పార్టీ నాయకత్వం తప్పుడు చర్యలే కారణం: నంబూద్రిపాద్ ఆరోపణ

త్రివేంద్రం, మే 3 : భారత కమ్యూనిస్టుపార్టీలో ఏర్పడిన చీలికకు చైనాకమ్యూనిస్టుపార్టీలో ఎటువంటి సంబంధంలేదని, ప్రస్తుత పరిస్థితికికారణం పార్టీనాయకత్వం తీసుకున్న తప్పుడు చర్యలు అని శ్రీ ఈ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

పార్టీ జాతీయసంఘం అస్సాం డ్ చేసిన 32 మందిలో ఈయన ఒకరు. వామపక్షీయులు వేరొక పార్టీని వెలకొలుపుతున్నారని, పార్టీని చీలదీసే కార్యకలాపాలను సాగిస్తున్నారనే వాదాన్ని తమ పక్షీయులు అంగీకరించలేదని శ్రీ నంబూద్రిపాద్ తెల్పారు. పార్టీ నాయకత్వం ఘటువంటి వైఖరిని అనుసరిస్తే, ఐక్యతాభావం ఉండదని ఆయన తెల్పారు. రెండువర్గాలవారు ప్రకటనలు జారీచేయటాన్ని మానాలని, వ్యతిరేక కార్యకలాపాలను కట్టిపెట్టాలని ఆయన సూచించారు. జాతీయ సంఘం బేషరతుగా సస్పెన్షన్ ఉత్తర్వును ఉపసంహరించుకోవాలికూడా అయన కోరారు.

త్రివేంద్రం, పాలఘాట్, కాలికోడు, ఆలెప్పీ కానూర్ జిల్లాలనువర్ణించి ఆయన ఇప్పుడే త్రివేంద్రం చేరుకున్నారు. ఈ జిల్లాల్లోని పార్టీ సభ్యులలో అధికసంఖ్యాకులు జాతీయ సంఘం, రాష్ట్ర సంఘాలలోని అధికసంఖ్యాకుల అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆయన తెల్పారు. జాతీయ సంఘం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఎర్నాకులం జిల్లా సంఘం ఒక తీర్మానం కూడా చేసిందని ఆయన తెల్పారు.

వామపక్షీయులు వేరే పార్టీని వెలకొల్పే ఉద్దేశ్యంలేదు, 'ఇతర పక్షమే' కొన్ని జిల్లాలో వేరే పార్టీలను వెలకొల్పటానికి ప్రయత్నిస్తున్నదని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

తమ వాదాన్ని వెల్లడిచేసూ, పార్టీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ జాతీయ సంఘం సెక్రటరీ యేట్‌కు ఉత్తరం వ్రాశామని ఆయన వెల్లడిచేశారు. ఇప్పుడు అటువంటి సమావేశం జరిగితే తాము దాని నిర్ణయానికి కట్టుబడి ఉండటానికి సిద్ధమేనని ఆయన అన్నారు.

వామపక్షీయులు మే 6, 7 తేదీలలో ఎర్నాకులంలో సమావేశమైనప్పుడు ఇకముందు తీసుకోవలసిన కార్యాచరణ విధానాన్ని రూపొందిస్తారని ఆయన తెల్పారు.

"కొంచంసేపు పని చేస్తేనే అలసిపోతున్నావా?"



ఇప్పుడింకే మాత్రము కాదు!

ఎందుచేతనంటే నేను ప్రతి దినము రెండు కప్పుల బోర్న్ - విటా తీసుకుంటాను. అది నాకు ఎక్కువ వుత్సాహాన్ని ఇస్తోంది. అందువలన ఇప్పుడు ఆఫీసు పని సరిగ్గా వేళకు అవుతోంది.

BOURN-VITA

బలము మరియు శక్తి కోసం



తయారు చేయువారు :

Cadbury's

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras: 22244&21747. Hyderabad.42703.